# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




లోపలి పేజీలో

యురేనియం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఉపముఖ్యమంత్రి కి తెలిపిన పులివెందుల టిడిపి ఇన్చార్జి


కాకినాడ | సంపుటి:01 | సంచిక:20 | శుక్రవారం | జనవరి 24 , 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


# WEF సదస్సు ద్వారా ప్రపంచ వేదికపై 'ఏపీ బ్రాండ్' ఇమేజ్



-ప్రభుత్వ పాలసీలు, అవకాశాలు, ఆలోచనలను వివరించి దిగ్గజ సంస్థలకు ఆహ్వానం

-ముఖాముఖి భేటీలు, సదస్సులు, చర్చలతో ఏపిని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

-మార్స్క్ నుంచి మైక్రోసాఫ్ట్ ప్రపంచ స్థాయి సంస్థలు, సీఈవోలతో చర్చలు

-నెట్వర్క్ విస్తరణ, బ్రాండ్ ప్రమోషన్ లో సక్సెస్....ఆశావాహంగా సిఎం బృందం దావోస్ టూర్

-ముగిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం పర్యటన...తిరుగు ప్రయాణం

దావోస్:- ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడం కోసం నెట్వర్క్ ను ఏర్పాటు చేసుకోవడం లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగు రోజుల దావోస్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ నాలుగు రోజులు ఒకవైపు ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సీఈవోలు-అధిపతులతో, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే... మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొని ఆంధ్రప్రదేశ్‌ను, ఏపి బ్రాండ్ ను ముఖ్యమంత్రి ప్రమోట్ చేశారు.

**సమావేశాలు సఫలం :**

ప్రపంచం దేశాల నుంచి దావోస్‌కు వచ్చిన పెట్టుబడిదారులను ఆకట్టుకోవడంలో చంద్రబాబు సంపూర్ణంగా సఫలమయ్యారు. వివిధ రంగాలకు చెందిన దాదాపు 15 ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. వాణిజ్యాభివృద్ధికి, పారిశ్రామికవేత్తల కోసం రాష్ట్రం కొత్తగా తీసుకువచ్చిన పాలసీలు, స్వర్ణాంధ్ర-2047 ప్రణాళికలు... పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాల గురించి వివరించారు. రాష్ట్రానికి వచ్చి అనుకూలతలను ప్రత్యక్షంగా పరిశీలించాలని వారిని ఆహ్వానించారు. దీంతో పలు ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ఆసక్తి కనబరిచాయి. స్వయంగా రాష్ట్రంలో పర్యటించి పెట్టుబడుల అంశాలన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆయా సంస్థలు సంసిద్ధతను వ్యక్తం చేశాయి.

**పర్యటన మొదటి రోజు :**

వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు తొలిరోజు పర్యటనలో ముందుగా జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత అంబాసిడర్ మృధుల్ కుమార్‌తో సమావేశమై రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మాస్యుటికల్స్, మెడికల్ డివైజ్‌లు, టెక్నికల్ టెక్స్‌టైల్స్, రైల్ కాంపోనెంట్ వంటి తయారీ రంగంలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్య మంత్రి తెలిపారు. ఏపీ, స్విట్జర్లాండ్ యూనివర్సిటీలు.. ఏపీలో ఏర్పాటు చేస్తున్న స్కిల్లింగ్, ఏఐ యూనివర్సిటీకి కలిసి పనిచేసేలా చూడాలని మృధుల్ కుమార్‌కు చెప్పారు.

**స్విట్జర్లాండ్ కంపెనీల సీఈవోలతో భేటీ :**

స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్స్ట ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ సీఈవోలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు.

స్విస్‌మెన్: రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు, ఇన్నోవేషన్ హబ్‌లు - ఇంక్యుబేటర్ల ఏర్పాటు, స్విస్ వెట్ తరహాలో రాష్ట్రంలో ప్లంబింగ్ ల్యాబ్‌ల ఏర్పాటుకు, శిక్షణ కార్యక్రమాలకు 'స్విస్‌మెన్' కంపెనీ ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు.

ఓర్లికాన్: రాష్ట్రంలో అడ్వాన్స్ కోటింగ్ సెంటర్ ఆవశ్యకత ఉందని, అలాగే ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఎనర్జీ, టూలింగ్ రంగాల్లో అవకాశాలు ఉన్నాయని, పరిశోధన కోసం ఏఎం సెంటర్ నెలకొల్పవచ్చని...

మిగతా 2లో



కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ తో లోకేశ్ భేటీ

ఏపీ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామన్న రవికుమార్

## కాగ్నిజెంట్ నుంచి త్వరలోనే రాష్ట్రానికి గుడ్ న్యూస్: నారా లోకేశ్

దావోస్:-ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణమైనప్పటికీ, మంత్రి నారా లోకేశ్ దావోస్ లోనే ఉన్నారు. ఇవాళ ఆయన కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈవో ఎస్. రవికుమార్ తో దావోస్ బెల్వడేర్ లో భేటీ అయ్యారు. రవికుమార్ తో భేటీ అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... కాగ్నిజెంట్ టెక్నాలజీస్ నుంచి రాష్ట్రానికి త్వరలోనే గుడ్ న్యూస్ రాబోతోందని చెప్పారు.

"శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ ను ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, బయో టెక్నాలజీ, రెన్యూవబుల్ ఎనర్జీలో డీప్ టెక్ హబ్ గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. విశాఖ, విజయవాడ, తిరుపతిలో 2.2 మిలియన్ చదరపు అడుగుల కో-వర్కింగ్ స్పేస్ అందుబాటులో ఉంది.

మిగతా 2లో



ప్రజాభూమి క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ సీనియర్ నాయకులు ఉత్తరాంధ్ర టీడీపీ ఇంచార్జ్ బుద్దా వెంకన్న మరియు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ టిడిపి నాయకులు జాలిపత్రి గోపాలకృష్ణ.ఈ ఆవిష్కరణ లో ప్రజాభూమి ప్రతినిధి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తాం

-డయాఫ్రమ్ వాల్ పనులను పరిశీలించిన నిమ్మల రామానాయుడు

-నిర్వాసితుల ఖాతాల్లోకి వెయ్యి కోట్లు జమ చేశామని వెల్లడి

-మూడు కట్టర్ల ద్వారా డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్న మంత్రి



ప్రజాభూమిప్రతినిధి,పోలవరం

జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. ఇటీవల ప్రారంభమైన డయాఫ్రమ్ వాల్ పనులను పరిశీలించారు. యంత్రాల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పక్కనే ఉన్న ప్రయోగశాలను సందర్శించి ప్యానల్ తవ్వకాల్లో వస్తున్న మెటీరియల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... పోలవరం నిర్వాసితుల అకౌంట్లలోకి ఇటీవల వెయ్యి కోట్లు జమ చేశామని తెలిపారు. మూడు కట్టర్ల ద్వారా డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఫిబ్రవరి 1 నుంచి రెండో కట్టరు పని చేస్తుందని... మూడో కట్టరు ఏప్రిల్ నాటికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వెయ్యి కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని చేపట్టామని అన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని తెలిపారు.

## దావోస్ ఖర్చెంత?.. పెట్టుబడులు ఎన్ని? : అంబటి రాంబాబు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- కూటమి సర్కార్ కు దావోస్ పర్యటనపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. దావోస్ నుంచి ప్రభుత్వం ఎన్ని పెట్టుబడులు తెచ్చిందని, అక్కడికి వెళ్లి రావడానికి ఎంత ఖర్చు చేసిందని ఆయన ప్రశ్నించారు."దావోస్ వెళ్ళిరావడానికి ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది? దావోస్ నుంచి పెట్టుబడులు ఏమేరకు తెచ్చారు? తెలియపరిస్తే వినాలని ఉంది!" అంటూ అంబటి ట్వీట్ చేశారు.



## చంద్రబాబు మాటలు ఈ దశాబ్దపు అతిపెద్ద జోక్ : షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- గౌతమ్ ఆదానిపై చర్యలకు ఖచ్చితమైన సమాచారం ఆధారాలుంటే చర్యలు తీసుకుంటాను అన్న ఏపీ సీఎం చంద్రబాబు మాటలు ఈ దశాబ్దపు పెద్ద జోక్ అని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. నాడు ప్రతిపక్షంలో ఉండగా ఏ సమాచారంతో విద్యుత్ ఒప్పందాలపై కోర్టుకు వెళ్లారని ఆదానితో చేసుకున్న ఒప్పందాల్లో అవినీతి దాగి ఉందని ఎందుకు అన్నారని చంద్రబాబును షర్మిల ప్రశ్నించారు.

మిగతా 2లో

# పేదల బియ్యం పై చర్యలు శూన్యం..

-అక్రమణ రవాణా కు అడ్డుకట్ట వేసేదెవరు..

-అండగా ఉన్న నాయకుల తీరు మారేదెన్నడు..

-అధికారులు చోద్యం చూస్తూ ఉంటారా...

-పవన్ కళ్యాణ్ పిలుపు పట్టదా

-కూటమి లో కుట్రలు ఇంతేనా..

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి, గోదావరి జిల్లాలు:- ప్రజా పంపిణీ వ్యవస్థ నుండి తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా అందిస్తున్న బియ్యం అక్రమ వ్యాపారులకు దందాగా మారింది. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలలో రేషన్ బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు అందుతున్న వారి నుండి నేరుగానే కాకుండా కొంతమంది దళార్లు తమ ఏజెంట్లైన మోటార్ సైకిల్ ఆటో సైకిల్ వంటి వాహనాల ద్వారా గ్రామ గ్రామాలకు ఇంటింటికి తిరుగుతూ కేజీ 11 ఒక్కంటి నుంచి రూపాయలు నుండి 20 రూపాయలు వరకు వినియోగదారుల నుండి కొనుగోలు చేసి వాటిని సుమారు 42 నుంచి 45 రూపాయల వరకు మిల్లర్లకు బడా బాబుల గొడవలకు అక్రమ రవాణా చేస్తూ జేబులు నింపుకుంటున్నారు.

ఈ వ్యవహారములో కొంత మంది కూటమి నాయకులు నుంచి చోట మోటా నాయకులతోపాటు ఎమ్మెల్యేల స్థాయి వరకు హస్తమున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాకినాడ అప్పటి ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నట్లు

మిగతా 2లో








# కావలెను

ఐదు ఎడిషన్ లతో నవ్యాంధ్రప్రదేశ్ ప్రజల ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేస్తూ అనేక అడ్డంకులు అధిగమిస్తూ నిత్య నూతన కథనాలతో మీ ముందుకు వస్తున్న ప్రజాభూమి దినపత్రిక కు రాయలసీమ,ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి, నెల్లూరు రీజనల్ బ్యూరో ఇంచార్జ్ లు కావలెను. అనుభవం, ఆసక్తి ఉన్న వారు మాత్రమే సంప్రదించండి...

**95021 16677**

No Mediation...

Direct contact only Management

ప్రజాభూమి

## చంద్రబాబు మాటలు ఈ దశాబ్దపు అతిపెద్ద జోక్

మొదటిపేజీ తరువాయి

అదా నీ పవర్ ఎక్కువ రేటు పెట్టి కొనడంతో రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయల భారం పడిందని ఆనాడు ఎందుకు చెప్పారని ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలెస్ వేదికగా రాష్ట్రాన్ని ఆదానికి దోచుపెడుతున్నారని ఎందుకు ఆరోపణలు చేశారని నిలదీశారు షర్మిల.ప్రతిపక్షంలో ఉండగా అతని మీకు శత్రువు.. అధికారపక్షంగా అదే ఆదాని మిత్రుడు అయ్యాడని పేర్కొన్నారు. గాదా ప్రభుత్వం సెకి తో చేసుకున్న ఒప్పందంలో అవినీతి జరిగిందని.. అలా అని పవర్ తో చేసుకున్న అగ్రిమెంట్ వెనక స్వయంగా మాజీ ముఖ్యమంత్రి 1700 కోట్ల ముడుపులు తీసుకున్నారని అమెరికన్ దర్యాప్తు సంస్థ ఎఫ్బిఐ స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చిందని.. అమెరికన్ కోర్టులో అదానిపై కేసులు కూడా పెట్టారని షర్మిల గుర్తు చేశారు. ఇంత తాతంగం నడుస్తుంటే అన్ని ఆధారాలు కళ్ళముందు కనిపిస్తుంటే అలా నీ మోసానికి రాష్ట్రమే అడ్డగా మారితే మాజీ సీఎం లేరుగా అవినీతిలో భాగంగా ఉంటే కచ్చితంగా కావాలని చంద్రబాబు అడగటం రాష్ట్ర ప్రజలను మోసం చేసినట్టే అవుతుందని విమర్శించారు షర్మిల.

# WEF సదస్సు ద్వారా ప్రపంచ వేదికపై 'ఏపీ బ్రాండ్' ఇమేజ్

మొదటిపేజీ తరువాయి

వీటిని 'ఓర్లికాన్' వినియోగించుకోవచ్చని చంద్రబాబు చెప్పారు.ఆంగ్ట్స ఫిస్టర్: అడ్వాన్స్డ్ సీలింగ్ సొల్యూషన్స్ ప్లాంట్, యాంటీవైబ్రేషన్ సిస్టమ్ ఫెసిలిటీని ఏర్పాటు చేయమని 'ఆంగ్ట్స ఫిస్టర్'ను కోరారు. స్విస్ టెక్స్‌టైల్: ఏపీ టెక్స్‌టైల్ రంగంలో కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్, రీసెర్చ్ అండ్ డెవల ప్మెంట్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కోసం 'స్విస్ టెక్స్‌టైల్స్' ఆహ్వానం పలికారు. జ్యూరిచ్‌లో అపూర్వ స్వాగతం : దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు ముందుగా జ్యూరిచ్ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, అధికారుల బృందానికి జ్యూరిచ్ విమానాశ్రయంలో అపూర్వ స్వాగతం లభించింది. పెద్దఎత్తున తరలివచ్చిన యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. కలుసుకున్న ఇరు రాష్ట్రాల సీఎంలు :జ్యూరిచ్ విమానాశ్రయంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రాలకు వస్తున్న పెట్టుబడులపై ముఖ్య మంత్రుల మధ్య చర్చ జరిగింది. తెలుగు పారిశ్రామిక వేత్తలతో భేటీ జ్యూరిచ్‌లో తెలుగు కమ్యూనిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. నిత్య స్ఫూర్తి నిచ్చే తెలుగు జాతిలో పుట్టడం తన అదృష్టంగా భావిస్తున్నానని....మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగు బిడ్డగానే పుడతానని అన్నారు. తెలుగువారు ప్రపంచమంతా ఉండాలి... కర్మభూమిని పట్టించు కోవాలి... జన్మభూమికి అవకాశాలు కల్పించాలని జ్యూరిచ్ వేదికగా ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. యూరప్‌లోని 12 దేశాల నుంచి ఈ సమావేశానికి తెలుగు ప్రజలు వచ్చారు.పర్య టన రెండవ రోజు:పర్యటన రెండో రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు.. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ప్రసంగించారు. వ్యాపార, వాణిజ్య రంగాల్లో విజయం సాధించి... గ్లోబల్ ఎంటర్‌ప్రెన్య ూర్లుగా ఎదిగే సత్తా భారతీయల్లో ఉందన్నారు. మానవ వనరుల లభ్యత ఏపీకి ప్లస్ పాయింట్ అని, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంతోమంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతున్నారని, తమ ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. స్వర్ణాంధ్ర – 2047 విజన్ రోడ్‌మ్యాప్‌లో భాగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న పది మార్గదర్శక సూత్రాలను ముఖ్యమంత్రి వివరించారు. భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడానికి అమరావతిలో ఏర్పాటు చేయబోయే గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ (GLC) ఉపయోగ పడుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చడానికి కృషి చేస్తున్నట్టు తన ప్రసంగంలో చెప్పారు. ఆసక్తి చూపిన 'మార్స్క్': ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర రవాణా కంపెనీలలో ఒకటైన డెన్మార్క్‌కు చెందిన మార్స్క్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపింది. మార్స్క్ కంపెనీ సీఈవో విన్సెంట్ క్లర్క్‌తో చంద్రబాబు కీలక చర్చలు జరిపారు.

వెయ్యి కిలోమీటర్ల పైనే తీరప్రాంతం కలిగి వుండటం, విస్తారంగా పోర్టులు ఉండటం... ఆంధ్రప్రదేశ్ బలమని, మానవ వనరులకు లోటు లేదని... విన్సెంట్ క్లర్క్‌కు తెలిపారు.సిస్కో : డేటా సెంటర్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లో పేరున్న మల్టీ-నేషనల్ టెక్నాలజీ సంస్థ సిస్కో ఛైర్మన్, సీఈవో చుక్ రాబిన్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. విశాఖ లేదా తిరుపతిలో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (GCC) ఏర్పాటుతో పాటు, నెట్‌వర్క్ భాగాల తయారీకి ఆహ్వానించారు. ఎల్జీ కెమ్ : దక్షిణ కొరియాలో అతిపెద్ద కెమికల్ కంపెనీ అయిన ఎల్జీ కెమ్ లిమిటెడ్ సీఈవో షిన్ హాక్ చియోల్‌తో చర్చలు జరిపిన ముఖ్యమంత్రి ఎల్జీ కెమ్ అనుబంధ సంస్థ ఎనర్జీని రాష్ట్రంలో నెలకొల్పాల్సిందిగా కోరారు. పెట్రో కెమికల్ రంగంలో యూనిట్లు మూలపేట - విశాఖలోనూ, సెమీకండక్టర్ యూనిట్ తిరుపతిలోనూ నెలకొల్పేందుకు వున్న అవకాశాలను పరిశీలించ మని కోరారు. అలాగే ఆంధ్రప్రదేశ్, దక్షిణ కొరియా మధ్య పెట్టుబడుల కోసం ఎల్జీ కెమ్ సీఈవోను అంబాసిడర్‌గా ఉండాలని అభ్యర్థించారు.

కార్ల్స్‌బెర్గ్ గ్రూప్: పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ఉత్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సీఈవో జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఇంటిగ్రేటెడ్ బ్రూవరీ, బాట్లింగ్ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయమని అభ్యర్థించారు. ఇందుకోసం విశాఖపట్నం, కృష్ణపట్నం, శ్రీ సిటీలోని ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించ మని చెప్పారు. బార్లీ, మొక్కజొన్న, వరి వంటి అధిక నాణ్యమైన ఆహార ఉత్పత్తులను సేకరించేందుకు ఏపీ రైతులతో భాగస్వామి కావాలని కోరారు. ఆర్సెల్లార్ మిట్టల్ ప్రాజెక్టు: అనకాపల్లిలో రూ. 1.4 లక్షల కోట్ల పెట్టుబడితో 17.8 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్రాజెక్టుపై ఆర్సెలార్ మిట్టల్/నిప్పన్ స్టీల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ ఎన్. మిట్టల్, సీఈవో ఆదిత్య మిట్టల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. పర్యటన మూడవ రోజు : గూగుల్ క్లౌడ్ : సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించా లని ముఖ్యమంత్రి చంద్రబాబు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసం ధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి సూచించారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఏపీని ప్రధాన కేంద్రంగా చేసుకోవాలని అన్నారు. పెట్రోనాస్ : మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న పెట్రోనాస్ కాకినాడ ప్లాంటులో రూ. 13,000 కోట్ల నుంచి రూ. 15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేట లోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ భాగస్వామి కావాలని ముహమ్మద్ తౌఫిక్‌ను కోరారు. పెప్సీకో : ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్‌గా ఉన్న పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ ఛైర్మన్ స్టీఫెన్ కెహోతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు.

బహ్రెయిన్ ప్రతినిధులు : బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయం ప్రతినిధి హమద్ అల్ మహ్మీద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించారు.

బిల్‌గేట్స్‌తో భేటీ : ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యం, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాప కులు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభ్యర్థించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్, డయాగ్నోస్టిక్స్ ప్రారంభించాలని, అలాగే ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు విషయంలో సూచనలు చేయాలని కోరారు. బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ విజయవంతంగా అమలు చేస్తున్న హెల్త్ డ్యాష్‌బోర్డులు, సామాజిక కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా నిర్వహించాలని చంద్రబాబు సూచించారు. హిందుస్థాన్ యూనిలీవర్ : ఫుడ్, హోమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఏపీలో రూ.330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తున్న యూనిలీవర్‌ను బ్యూటీ పోర్ట్ ఫోలి యోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖ పట్నం అనుకూలంగా వుంటుందని సీఎం అన్నారు. సెన్మట్ : వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్ (సెన్మట్) హెడ్ రాబర్టో బోకాతో సమావేశమైన ముఖ్యమంత్రి.. గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, సోలార్ మాన్యుఫాక్చరింగ్ వంటి రంగాల్లో ఆంధ్రప్ర దేశ్‌కు గ్లోబల్ కంపెనీల పెట్టుబడులు తరలివచ్చేలా సెన్మట్ సహకారం అందించాలని కోరారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ - స్కిల్ డెవ లప్మెంట్ సెంటర్‌కు డబ్ల్యూఈఎఫ్ మద్దతివ్వాలని అభ్యర్థిం చారు.

డీపీ వరల్డ్ : ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటుకు ముందుకురావాలని ప్రపంచంలో కంటైనర్ టెర్మినల్‌లో ప్రతిష్ఠాత్మక సంస్థ డీపీ వరల్డ్‌ను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. డీపీ వరల్డ్ సెంట్రల్ ఏసియా, ఆఫ్రికా మేనేజింగ్ డైరెక్టర్ రిజ్వాన్ సూమర్‌తో ఈ మేరకు చర్చలు జరిపారు. కాకినాడ, కృష్ణపట్నం, మూలపేటలో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. పలువురితో భేటీలు : స్విట్జర్లాండ్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ నిక్లాస్ శామ్యూల్ గుగ్గర్, యాక్సెస్ హెల్త్ కేర్ సీఈవో అనురాగ్ జైన్, వాడ్‌కు చెందిన కౌన్సిలర్ ఆఫ్ స్టేట్... క్రిస్టెల్ లూసియర్ బ్రోడార్డ్, ఇసాబెల్లా మోరెట్, సింగపూర్ డిప్యూటీ పీఎం హెంగ్ స్వీ కీట్, యూఎన్ అండర్ సెక్రటరీ జనరల్ అనాక్లాడియా రాస్బాచ్‌తో సమావేశమ య్యారు. 'టీమిండియా' మీడియా మీట్ :దావోస్ పర్యటనలో చివరిగా.. ఇండియన్ పెవిలియన్‌లో ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, తెలంగాణ, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల మంత్రులతో కలిసి మాట్లాడారు. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో భారత్ తొలిసారి 'టీమిండియా' భావనతో ఒకే వేదికపైకి వచ్చిందని, అన్ని రాష్ట్రాలు కలిసికట్టుగా సదస్సులో పాల్గొన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. తమ దగ్గర పెట్టుబడుల కోసం రాష్ట్రాలన్నీ వేరువేరుగా పోటీపడినా, పరస్పరం సహకరించుకుని భారతదేశ సమైఖ్య స్ఫూర్తిని చాటాయని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో భారతదేశానికి స్వర్ణయుగం ప్రారంభమైందని, మోదీ నాయకత్వంలో ఇండియా బ్రాండ్ బలంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్‌పై అందరూ నమ్మకంగా ఉన్నారని చెప్పారు. సంస్కరణలు, స్థిరమైన వృద్ధి, సాంకేతికత మన బలం :బ్లూమ్‌బెర్గ్ అంచనాల ప్రకారం 2028 నాటికి పెరుగుతున్న GDP వృద్ధితో భారత్ అగ్రగామి దేశంగా ఎదుగు తుందని, ఇక తిరుగు ఉండదని చెప్పారు. ఆర్థిక సంస్కరణలు, స్థిరమైన వృద్ధి రేట్లు, అధునాతన సాంకేతికత వినియోగంలో భారత్ ఇప్పుడు ఉన్నత స్థానంలో ఉందన్నారు. ఆరోగ్యం, సామాజిక సంక్షేమం, ఇతర కీలకమైన రంగాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. భారతదేశం గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీకి కేంద్రంగా ఆవిర్భవిస్తుందని చెప్పారు. పలు గ్లోబల్ టెక్ కంపెనీల సీఈఓలు భారతీయ మూలానికి చెందినవారని, ఆవిష్కరణలు-నాయకత్వంలో తమ ప్రతిభను భారతీయులు చూపిస్తారని... అందుకే ప్రపంచ దేశాలన్నీ భారతీయుల్ని ఆమోదిస్తున్నాయని చెప్పారు. 2047 నాటికి అగ్రదేశంగా భారత్ :భారతదేశ వృద్ధిలో ఈ కీలక సమ యాన్ని సద్వినియోగం చేసుకోవాలని చంద్రబాబు ప్రపంచ పెట్టుబడిదారులకు దావోస్ వేదికగా పిలుపునిచ్చారు. భారతదేశ భవిష్యత్తుపై విశ్వాసం వ్యక్తం చేసిన చంద్రబాబు.. భారత్ నేడు ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, బలమైన నాయకత్వం, టీమ్‌వర్క్‌తో... 2047 నాటికి ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.1997 నుంచి నేటికి పోటీ పెరిగింది :తాను 1997 నుంచి దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులకు హాజరవుతున్నా నని... అప్పటికన్నా ఇప్పుడు పోటీ పెరిగిందని, అలాగే ఈసారి అపూర్వ ఆహ్వానం లభించిందని చెప్పారు. మహారాష్ట్ర, తెలంగాణ వంటి రాష్ట్రాలతో పోటీపడి ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకువెళ్లాల్సి ఉందన్నారు. అందుకుతగ్గట్టుగా స్పష్టమైన విజన్‌తో కష్టపడుతున్నామని తెలిపారు. వచ్చేవన్నీ గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రోజులని.. అందుకే వాటికి అధికప్రా ధాన్యత ఇస్తున్నామని అన్నారు. పర్యావరణ సుస్థిరత కోసం 165 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నా మని ముఖ్యమంత్రి అన్నారు. మీడియా మీట్‌లో చంద్రబాబును మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్.. టెక్నాలజీ మ్యాన్‌గా కొనియాడారు. పెట్టుబడులను ఆకర్షించడంలోనూ, సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ఒక ఐకాన్‌గా అభివర్ణించారు.

పర్యటన నాలుగవ రోజు :తిరుగు ప్రయాణం వేళ భేటీలు : దావోస్ నుంచి రాష్ట్రానికి తిరిగి వచ్చే ముందుక్షణం వరకు ముఖ్యమంత్రి వివిధ సంస్థల అధిపతులు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై రాష్ట్రాభివృద్ధి కోసం వారితో చర్చలు జరుపుతూనే ఉన్నారు. ప్రఖ్యాత స్విస్ వ్యవస్థాపకుడు, పర్యావర ణవేత్త, చె హోల్డింగ్స్ వైస్-ఛైర్మన్ ఆండ్రే హాఫ్‌మన్‌తో భేటీ అయ్యారు. అలాగే యూఎన్‌డీపీ అధిపతి అచిమ్ స్టెయినర్, సీఎన్ఎన్ బెకీ ఆండర్సన్‌తోనూ చర్చిం చారు. అనంతరం సిఎం బృందం దావోస్ నుంచి జ్యూరిచ్ కు రోడ్డు మార్గంలో చేరుకున్నారు. అక్కడి నుంచి ఈ రోజు అర్ధ రాత్రి తరువాత సిఎం ఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రి లోకేష్ మరో రోజు అదనంగా దావోస్ లో ఉండనున్నారు. ఈ రోజు మరికొంత మంది పారిశ్రామిక వేత్తలతో భేటీ అనంతరం రేపు లోకేష్ తిరుగుప్ర యాణం కానున్నారు. నాలుగవసారి సిఎం అయిన తరువాత చేపట్టిన తొలి విదేశీ పర్యటన సంతృప్తినిచ్చిందని...రానున్న రోజుల్లో ఈ చర్చలు మంచి ఫలితాలను ఇస్తాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

# కాగ్నిజెంట్ నుంచి త్వరలోనే రాష్ట్రానికి గుడ్ న్యూస్: నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి

కాగ్నిజెంట్ గ్రోత్ స్ట్రాటజీ, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం వంటి టైర్ -2 నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశాం. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటివాటిలో హై స్కిల్డ్ వర్క్ ఫోర్స్ ను తయారుచేయడానికి ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని కోరాం" అని లోకేశ్ వివరించారు. కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ మాట్లాడుతూ... కాగ్నిజెంట్ టెక్నాలజీస్ లో పనిచేస్తున్న 80 వేల మంది ఉద్యోగులను టైర్ -1 నుంచి టైర్ -2 నగరాలకు మార్చేందకు ప్రణాళికలను ప్రకటించామని తెలిపారు. గ్లోబల్ స్కిల్ ఇనిషియేటివ్ లో భాగంగా జనరేటివ్ ఏఐ అధునాతన సాంకేతిక నైపుణ్యాల్లో 10 లక్షల మందికి సాధికారిత కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించామని వెల్లడించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని రవికుమార్ తెలిపారు.

# పేదల బియ్యం పై చర్యలు శూన్యం...

మొదటిపేజీ తరువాయి


ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బహిరంగంగా ఆరోపణల చేసి దానిపై దృష్టి సారించారు. అయినా ప్రస్తుతం కాకినాడ జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో రేషన్ అక్రమ రవాణా దందా కొనసాగుతూనే ఉంది. అంతేకాక అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి కూడా ప్రతి మండలంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా దారులు దందాలకు మరిగిన వ్యక్తులు తమ వ్యాపారాన్ని రహస్యంగానే కొనసాగిస్తుండు విద్దూరం.

జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ పై నిఘువర్గాలు వైఫల్యంతో రేషన్ బియ్యం అక్రమ రవాణా ఎదెచ్చగానే కొనసాగుతున్నట్లుగా పలు ప్రజా సంఘాలు బహిరంగంగానే ఆరోపి స్తున్నాయి. కొన్ని ప్రజా సంఘాలైతే అక్రమ బియ్యం వ్యాపారులతో కుమ్మక్కై వారి సహకారంతో మండలాల సరిహద్దులు ఆ రేషన్ బియ్యం దాటించేందుకు చేతులు కలుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. స్థానిక ఎమ్మెల్యేలకు తెలియకపోయినా వారి అనుచరుల ద్వారా రేషన్ బియ్యం మొదటి తేదీ నుండి 25వ తేదీ వరకు అక్రమ వ్యాపారులు లబ్ధిదారుల వద్ద నుండి కొనుగోలు చేస్తూ ఇంటింటికి తిరుగుతున్నారు. కేంద్ర ప్రభుత్వం 2025 డిసెంబర్ నెల ఆఖరి వరకు దేశమంతా ఉచిత బియ్యం ఉచిత గోధుమలు ఇచ్చేందుకు ఎన్నికలల్లో హామీ మేరకు ఆ పథకాన్ని కొనసాగి స్తుంది. ఇదే అదునుగా ఈ వ్యాపారాన్ని నమ్ముకుని దందాల నిర్వహిస్తున్న నేరగాళ్లు తమ బియ్యం వ్యాపారాన్ని మూడు పూవులు ఆరు కాయలుగా పండించుకుంటున్నారు. దీనిలో భాగంగా రేషన్ బియ్యం కొనుగోలుదారులు చిన్న చిన్న పల్లెటూరులో ఉన్న రైస్ మిల్లలతో సహా పెద్ద పెద్ద రైస్ మిల్లు వరకు బియ్యాన్ని కొనుగోలు చేసి వాటిని చేపల చెరువులకు నూకలడించి అమ్మడమే కాకుండా పక్కనున్న ఒరిస్సా రాష్ట్రంలో మిల్లర్లకు అమ్మడం జరుగుతుంది. గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో కాకినాడ పోర్ట్ నుండి ఇతర దేశాలకు ఈ బియ్యం ఎగుమతి జరిగేది. అయితే ఇటీవల కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో ఈ అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం పై ఉక్కు పాదం ప్రభుత్వం యత్నిస్తుండగా వారి ఆశయానికి అధికార యంత్రాంగం నీరు కారుస్తున్నదన్న ఆరోపణలు ఎల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ పోలీస్ ప్రజా సంఘాలు కూడా వారికి ప్రోత్సహించడం వల్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఆశయాలు నీటిలో పోసిన పన్నీరు మాదిరిగా మారాయి. ఒక్కసారి పులి మనిషిని తినడం మరిగితే మరి ఏ జంతువులు ఆహారంగా స్వీకరించదు అన్నచందంగా ఈ బియ్యం అక్రమ వ్యాపారదారులు తమ వ్యాపారాన్ని ఇప్పటికీ మూడు పువ్వులు ఆరు కాయలు గానే నిర్వహించుకుంటున్నారు. గతంలో అయితే విదేశాలకు ఈ బియ్యాన్ని ఎగుమతి చేస్తుంటే ప్రభుత్వం ప్రస్తుతం పోట్లు వద్ద గట్టి నిఘ ఏర్పాటు చేయడంతో ఈ వ్యాపారస్తులు మరో దారిని ఆ బియ్యాన్ని తరలించేందుకు రేయింపవర్లు కంటిమీద కునుకు లేకుండా కృషి చేస్తున్నారు. గతంలో కేజీ 25 రూపాయలు బియ్యన్ని లబ్ధిదారు నుండి కొనుగోలు చేయగా ప్రస్తుతం ఆ బియ్యాన్ని కేవలం 12 రూపాయల నుండి 15 రూపాయల లోగానే కొనుగోలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇదేంటి తక్కువ రేటు తో కొంటున్నారంటే బియ్యాన్ని ఎవరు కొనుగోలు చేయటం లేదని మీకు ఇష్టం ఉంటే అమ్మండి లేకపోతే మానేయండి అని లబ్ధిదారుని బ్లాక్ మెయిల్ చేయడం కూడా జరుగుతుందని ఆరోపణలు వినబడుతున్నాయి. ఏది ఏమైనాప్పటికీ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరుతున్న కేంద్ర ప్రభుత్వ ఉచిత బియ్యం అక్రమ రవాణా బియ్యం దారులకు వరథాయనిగా పేర్కొనవచ్చు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు అందించే బియ్యాన్ని అక్రమ వ్యాపారస్తులు పాలు కాకుండా గట్టిగా నిఘా చర్యలు చేపట్టి అక్రమణాదార్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, పరిశీలకులు భావిస్తున్నారు. గంజాయి కుక్కయిన్ మొదలగు మారకద్రవ్యాల పై ఎటువంటి ఎటువంటి కేసులు నమోదు చేసి దోషులను జై లలో పెడుతున్నారు అదే చట్టాలను పేదలకు ఆహారమైన బియ్యం రవాణా అక్రమ దందా చేసేదారులపై చట్ట సవరణలు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు ఉంది. అలాగే గంజాయి వ్యాపారస్తులకు చెందిన వాహనాలను ఏ విధంగా సీజ్ చేసి పెడుతున్నారో అదేవిధంగా రేషన్ బియ్యాన్ని పట్టుకున్న వాహనాలను కూడా సీట్ చేయాల విజ్ఞులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ వ్యాపారానికి సహక రిస్తున్న అధికారులపై కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రతి మండలానికి ఒక ఎమ్మెస్.ఓ ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీస్ రెవెన్యూ శాఖల తో పాటు ప్రత్యేక నిఘా వర్గాల ద్వారా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారాన్ని నిరోధించవచ్చునని పరిశీలకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా దందాలపై విధిస్తున్న 6 ఏ కేసుతోపాటు వారిపై కఠినమైన గంజాయి హెరాయిన్ వంటి మారక ద్రవ్యాలం మాదిరిగానే చర్యలు చేపట్టాలని రాత్రి సమయంలో ధూనులతో నిఘా విభాగాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు .

# రమేష్ కుమార్ రియల్ ఎస్టేట్ లో పెట్టుబడి కి ముందు చూపుకు విలువైన రాబడి

**-సొంత ఇంటి కల నిజం చేసుకునే వారికి సదావకాశం!**
**-అతి తక్కువ ధరల్లో జాతీయ రహదారి పక్కన విలువైన ఫ్లాట్స్...సంప్రదించండి!**
**-రమేష్ రియల్ ఎస్టేట్ నిర్వాకుడు రమేష్ కుమార్ వెల్లడి!**

ప్రజాభూమి ప్రతినిధి బి.నాగేశ్వరరావు
జి.కొండూరు:







ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం వెంక టా పురం గ్రామ నివాసాల పక్కనే- విజయ వాడ, భద్రాచలం -221 జాతీయ రహదారికి పక్కనే వెంటనే ఇల్లు కట్టుకోవాలని వారికి అతి తక్కువ ధరల్లో,అన్ని మౌలిక వసతుల సౌకర్యాలతో రమేష్ కుమార్ రియల్ ఎస్టేట్ వారు నిర్వహించిన,ఓపెన్ ప్లాట్స్ చూపురు లను ఎంతోగాను ఆకర్షిస్తున్నాయి.ఏది-ఏమైనా పకృతి వడిలో...ప్రశాంత వాతావర ణంలో...జాతీయ రహదారి పక్కనే- నివా సాల మధ్యన రమేష్ కుమార్ రియల్ ఎస్టేట్ వారు నిర్మించిన ఫ్లాట్స్-ఎన్నాళ్లో నుండి సొంత ఇంటి కల నిజం చేసుకోవాలనుకునే వారికీ అతి తక్కువ ధరల్లో ఫ్లాట్స్ లభిస్తుం డటం ఆనందదాయకమని పలువురు ఫ్లాట్స్ వినియోగదారులు అభిప్రాయ పడుతుం డటం విశేషం!ఈ సందర్భంగా" ప్రజా భూమి దినపత్రిక" విలేకరి ఫ్లాట్స్ నిర్వాకులు రమేష్ కుమార్ ని వివరణ కోరగా-ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ నిర్వాహకులు రమేష్ కుమార్ మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలు ఫ్లాట్స్ కనుగోలు చేసుకునేటందుకు విలువైన భూమిని ఫ్లాట్స్ గా విభజన చేసి ప్రతి ఒక్కరు ఫ్లాట్స్ కొనుగోలు చేసేటందుకు వీలుగా జాతీయ రహదారి-221 భద్రాచలం రోడ్డుకి ప్రధాన రహదారి పక్కనే రమేష్ కుమార్ రియల్ ఎస్టేట్ పేరుతో ఫ్లాట్స్ నిర్మించడం ఎంతో ఆనందంగాఉందన్నారు. కొండ పల్లి రైల్వే స్టేషన్ అతి సమీ పాన,అలాగే విజ యవాడ థర్మల్ పవర్ స్టేషన్ కి అతి చేరు వలో,అలాగే ది నదినాభివృద్ధి చెం దుతున్న కొండపల్లి ఐడియా కి 5 కిలోమీటర్ల దగ్గరలో...40 అడుగుల రహదారితో కరెంటుకి-నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా,అన్ని మౌలిక వసతులతో ఫ్లాట్స్ లను తీర్చిదిద్దడం జరిగిందని,అలాగే బ్యాంకు రుణం సౌకర్యం కల్పించడం జరుగుతుందని, రమేష్ కుమార్ తెలిపారు. ముందస్తు ఫ్లాట్స్ కి పెట్టుబడి-పెట్టే భవిష్యత్తులో విలువైన రాబడి వస్తుందని రమేష్ కుమార్ తెలిపారు.

# టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న నాయకులకు ఎమ్మెల్యే వసంత అందజేత

ప్రజాభూమి ప్రతినిధి జి.కొండూరు : ఎన్టీఆర్ జిల్లా వర్గం జి.కొండూరు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు.మైల వరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ వారికి డిజిటల్ రూపంలో శాశ్వత సభ్యత్వం రశీదులను మైలవరంలోని శాసన సభ్యుడి కార్యాలయంలో గురువారం అందజేశారు. జి.కొండూరు మండలంలోని హెచ్ ముత్యాలంపాడు గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యులు కాజా బ్రహ్మయ్య, వెలగలేరు మాజీ ఎంపీటీసీ సభ్యులు చల్లగుండ్ల అజయ్ కుమార్,వెలగలేరుకు చెందిన చిరుమామిళ్ల రవికుమార్ ఒక్కొక్కరు 1లక్ష రూపాయలు చొప్పున చెల్లించి టీడీపీ శాశ్వత సభ్యత్వం పొందారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలలో శాశ్వత సభ్యత్వాలు పొందడం పట్ల వారిని అభినందించారు.కోటి సభ్యత్వములకు పైగా నమోదుతో తెలుగుదేశం పార్టీ రికార్డు సృష్టించిందన్నారు.మైలవరం నియోజకవర్గంలో కూడా 67 వేలకు పైగా సభ్యత్వములు నమోదు అయినట్లు వెల్లడించారు. సభ్యత్వాల నమోదుకు సహకరించిన టీడీపీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా శాశ్వత సభ్యత్వములు కూడా తీసుకోవాలని పార్టీ కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్,



ప్రజాభూమి



## ప్రొద్దుటూరు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన భావన

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



ప్రొద్దుటూరు నూతన డిఎస్పీ గా పుతి భావన గురువారం బాధ్యతలు చేపట్టారు. 2022 గ్రూప్-1 బ్యాచ్ కు చెందిన భావన ట్రైనింగ్ పూర్తయిన తర్వాత మొట్టమొదటగా ప్రొద్దుటూరు పట్టణంలో డిఎస్పీగా బాధ్యతలు చేపట్టింది. కాగా ఇక్కడ పనిచేస్తున్న డీఎస్పీ భక్తవత్సలం విజయవాడలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులు అందుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలిపారు.

## విద్యార్థుల నడుమ మంత్రి నారాలోకేష్ బాబు, నేతాజీ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



స్థానిక నడింపల్లె ప్రభుత్వ విద్యార్థుల వసతి గృహంలో గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా యువ నాయకుడు బచ్చల వీరప్రతాప్ హాస్టల్ విద్యార్థులతో కలసి కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణి చేశారు. అదేవిధంగా సుభాష్ చంద్రబోస్ జన్మదినం సందర్భంగా హాస్టల్ ప్రాంగాణంలో వారి చిత్రపటానికి పూలమాలను వేసి దేశానికి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వైయస్ జబీబుల్లా, విద్యార్థి సంఘ నాయకులు రెడ్డి సుధీర్, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## యురేనియం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఉపముఖ్యమంత్రి కి తెలిపిన పులివెందుల టిడిపి ఇన్చార్జి

ప్రజాభూమి, పులివెందుల



ఉపముఖ్యమంత్రి ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి , జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) గురువారం కలసి పులివెందుల నియోజకవర్గం వేముల మండలం మబ్బు చింతల పల్లె గ్రామ సమీపంలో ఉన్న యూనియన్ ఫ్యాక్టరీ వల్ల ప్రజలు రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన ఉపముఖ్యమంత్రి యురేనియం బాధితులకు అండగా ఉంటామని బీటెక్ రవికి హామీ ఇచ్చారు.

## రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో మంత్రి లోకేష్ 43వ జన్మదిన వేడుకలు


ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని స్థానిక నగిరిగుట్ట రాజారెడ్డి కాలనీ లో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు రాష్ట్ర టిడిపి మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నారా లోకేష్ జన్మదిన కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. నిరుద్యోగ సమస్యను తొలగించేం దుకు నారా లోకేష్ అనేక కంపెనీలతో మాట్లాడి వారిని ఒప్పించారన్నారు. ఈ కంపెనీలు రావడం వలన నిరుద్యోగ సమస్య లేకుండా పోతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నల్లగారి భాస్కర్ రెడ్డి, షేక్ ఖాసిం వలి,కాంబల్లె గంగాధర్ రెడ్డి, షేక్ సమద్, ముళ్ళ అజ్మతుల్లా,మా భాష, మచ్చ శ్రీనివాసులు,అంబకపల్లి మునయ్య, ఉమర్, అభిలాష్, షేక్ షామీర్,సాయి,రఘు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండ గంగమ్మ తల్లి మెట్ల మీద మోకాళ్లపై మెట్లెక్కిన మేదర రవి కుమార్

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్ నందిమండలం లోని కొండ గంగమ్మ తల్లి మెట్లమీద మోకాళ్ళ పై కొండపైకి ఎక్కి కృతజ్ఞత భావాన్ని చూపించారు. ఈ సందర్భంగా మేదర రవికుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లో సామాన్య కార్యకర్తగా ఉండి గిరిజన సమస్యలపై నిత్యం అందుబాటులో ఉండడం వల్ల బీటెక్ రవి నన్ను గుర్తించారన్నారు. 2019 లో వైకాపా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జిల్లా స్థాయిలో గిరిజనుల సమస్యల పై పోరాడినందున మంత్రి నారా లోకేష్ గుర్తించి గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించారని అన్నారు. నారా లోకేష్ జన్మదిన సందర్భంగా నారా వారి కుటుంబం నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కొండ గంగమ్మ తల్లి మెట్లమీద మోకాళ్ళపై పైకి ఎక్కి కృతజ్ఞత భావాన్ని తెలియపరచి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచారు. తన ఎదుగుదలకు సహకరించిన పులివెందుల నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి కి కృతజ్ఞతలు తెలియజేశారు.


## రామ సుబ్బమ్మకు నివాళులర్పించిన ప్రజా ప్రతినిధులు నాయకులు


### అనారోగ్యం తో ఎంపీపీ అత్త మృతి

### చరవాణిలో కుటుంబానికి ధైర్యం చెప్పిన వైఎస్ భాస్కర్ రెడ్డి

ప్రజాభూమి ,వేముల

మండలం లోని వేముల గ్రామ పంచాయతీ పరిధిలోని బచయ్యగారి పల్లి కి చెందిన కీర్తిశేషులు వేముల మాజీ సర్పంచ్ చల్లా పెద్ద వెంకటయ్య భార్య,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి అత్త,వైఎస్ఆర్సీపీ సీనియర్ నేత చల్లా వెంకట నారాయణ అమ్మ అయినటువంటి చల్లా రామసుబ్బమ్మ(85) మృతి చెందటం తో వారి స్వగృహం వద్ద గురువారం ఉదయం వేముల జడ్పిటిసి కోకటం వెంకట బయపు రెడ్డి, యురేనియం ప్రాజెక్టు జి యం సుమన్ సర్కార్, సూపరిండెంట్ ఆఫ్ సర్వే డిపార్ట్మెంట్ నవీన్ కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ నర్సింహారెడ్డి,మాజీ సొసైటీ అధ్యక్షులు గంగిరెడ్డి,ఈశ్వర్ రెడ్డి,హర్ష వర్ధన్ రెడ్డి మృత దేహం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.విశయం తెలుసుకున్న కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి తండ్రి పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జ్ వైయస్ భాస్కర్ రెడ్డి చరవాణి ద్వారా రామసుబమ్మ కుమారులు వెంకట నారాయణ,శ్రీనివాసులు తో మాట్లాడి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.అనారోగ్యం తో హాస్పిటల్ లో మృతి చెందటం తో విశయం తెలుసుకున్న సర్పంచ్ లు ,ఎంపీటీసీ లు వైఎస్ఆర్సీపీ నాయకులు అధికారులు గ్రామం కి చేరుకొని రామ సుబ్బమ్మ మృతదేహానికి పుల మాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పట్రా సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పెద్ద పోతుల ఆంజనేయులు, సత్య సాయి జిల్లా అధ్యక్షులు మాజీ డైరెక్టర్ గుజ్జు రామాంజనేయులు,ప్రధాన కార్యదర్శి రెడ్డెప్ప,ఎంపీటీసీ లు మల్ రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,చప్పిడి భాస్కర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు మండి మా పీ రా,నాగప్ప,మౌళి,లక్ష్మయ్య,నారాయణ స్వామి,రామ సుబ్బ రెడ్డి,రమాదేవి,రంగనాథ ము,మహేశ్వర్ రెడ్డి, బాలి రెడ్డి,గంగిరెడ్డి,కౌన్సిలర్ మహేశ్వర్ రెడ్డి,వేమ నారాయణ ,రాఘవ్ రెడ్డి,బస్ సుబ్బారెడ్డి,శ్రీ రామి రెడ్డి,వెంకట రామిరెడ్డిఉన్నారు.





## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయం కోసం అందరూ కృషి చేయాలి

### జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు

ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ అధ్యక్షతన జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలపై నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, అబ్జర్వర్ గా ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఓట్లు అభ్యర్థించేందుకు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్సీ ఎన్నికలకు బూత్ ఇన్చార్జిలను నియమించి వారికి బాధ్యతల అప్పగించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి ఉభయగోదావరి జిల్లా జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నన్ను గెలిపించినట్టయితే మీ సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ రాజశేఖర్ గెలుపుకు మన నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు వేసి ఆయన విజయానికి సహకరించాలని అన్నారు. ఎమ్మెల్సీ చిరంజీవి రావు మాట్లాడుతూ ఓట్లు వేసే విధానాన్ని సమూలంగా వివరించి రాజశేఖర్ విజయానికి మీరందరూ కృషిచేసి జ్యోతుల నెహ్రూ సూచించిన ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నియోజకవర్గంలో కష్టపడి ఎమ్మెల్సీ ఓట్లు జాయిన్ చేసిన మీరు ఎమ్మెల్సీ ఓటర్లు అందరినీ కూడా ప్రత్యక్షంగా కలిసి ఓట్లు అభ్యర్థించాలని అన్నారు. రాజశేఖర్ గెలుపు మన అందరి గెలుపు అని ఆయన గెలుపుకి మనందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, తోట గాంధీ, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కోర్పు పోతుల మోహనరావు, మంగ రౌతు రామకృష్ణ, అడబాల భాస్కరరావు, బస్వా చినబాబు, ఉంగరాల రాము, కందుల చిట్టిబాబు, కన్నబాబు, బిజెపి ఇన్చార్జ్ దాట్ల కృష్ణ వర్మ, పాతం శెట్టి మురళీకృష్ణ, జంపన సీతారామచంద్ర వర్మ, తదితరులు పాల్గొన్నారు.




## మండలి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయండి : శ్రేణులకు యనమల పిలుపు

ప్రజా భూమి తుని .

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో టీడీపీ, బీజేపీ,జనసేన కూటమి శాసన మండలి ఎన్నికల శంఖారావం పూరించేందుకు సన్నద్ధమవుతోంది.త్వరలో పట్టభద్రుల నియోజకవర్గాలకు జరుగబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు అఖండ విజయం అందించేందుకు టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు కేడర్ నుసన్నద్ధం చేస్తున్నారు. ఈనేపథ్యంలో ఇవాళ తేటగుంట క్యాంప్ కార్యాలయంలో విస్తృత స్థాయిసమావేశం జరిగింది. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, కాకినాడ పార్లమెంట్ తెలుగు దేశం అధ్యక్షుడు జ్యోతుల నవీన్, విశాఖ ఎమ్మెల్సీ చిరంజీవి ప్రభృతులు హాజరైన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు హాజరైయ్యారు.తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పార్టీ శ్రేణులకు కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను పరిచయం చేసిన యనమల మండలి ఎన్నికల్లో పేరాబత్తుల విజయం ఖాయమన్నారు.అయితే ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించి ఓటు వృధా కాకుండాచూడాలన్నారు.విబేధాలు విడనాడి అందరూ సమిష్టిగా పనిచేసి కూటమి అభ్యర్థిన్ని భారీ మెజార్టీ గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ యువ నాయకత్వానికి తెలుగు దేశం పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని, పార్టీ కోసం శ్రమించే శ్రేణులకు సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు తన వంతు కృషి ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, ఇనుగంటి సత్యనారాయణ, కుసుమంచి సత్యనారాయణ, చొక్కా అప్పారావు, గాడి రాజబాబు, అంకంరెడ్డి రమేష్, దంతులూరి చిరంజీవి రాజు, మల్ల గణేష్, కుక్కడపు బాలాజీ,తుమ్మల చిన్ని దంతులూరి శ్రీనివాసరాజు,కోడా వెంకటరమణ , బంటుపల్లి అన్వేష్, దూలం మురళి కృష్ణ కొయ్యా కేశవ్, చొక్కా కాశీ,కొయ్యా మల్లేష్, బైరవర్జుల చందు,కొయ్యగా శ్రీను కాలిపోయిన చంద్ర రావు, పక్కుర్తి వంశీ కృష్ణ,అప్పన రమేష్,కరపా అప్పారావు,పోలిశెట్టి రామలింగేశ్వర, చిటికెల శ్రీనివాసరావు,పప్పు నవీన్,గజ్జి రాంబాబు,జక్కాన రాము నాయుడు, మంతిన గంగాధర్, సుర్ల బోడయ్య, పోతల రాంబాబు,అరిగెల నర్సింహ మూర్తి బోనం చినబాబు, సిద్దాంతపు సత్తిబాబు, బోడపాటి అప్పారావు, సోమాల ప్రసాద్, అంగుళూరి సుధాకర్,మలికి సూరిబాబు,తదితరులు పాల్గొన్నారు.



## జగ్గంపేటలో ఘనంగా రావులమ్మ తల్లి జాతర మహోత్సవాలు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట లో మర్రిమొక్క వీధి లో శ్రీరావులమ్మ తల్లి సంబర మహోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సంబర మహోత్సవాల్లో గరగ నృత్యాలు, శక్తి వేషాలు , రేలారే రేలా, ఆర్కెస్ట్రా , ట్రాక్టర్ వేషాలు ఉన్నాయి. ఈ సంబరం జగ్గంపేట గ్రామ పుర వీధుల్లో తిరుగుతూ మెయిన్ రోడ్డు మీదుగా మర్రిమొక్క వీధి కి చేరుకున్నాయి.





## ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్ర ఐటి, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను మాజీ ఎంపీటీసీ జీవి రమణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆర్వీ రమేష్ ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆర్వి రమేష్, మాజీ ఎంపిటిసి జీవి రమణ, నాయకులు జయచంద్రారెడ్డి, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, దేశం సుబ్బారెడ్డిలు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాట పట్టాలని, పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగాలని వారు ఆకాంక్షించారు. యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజల కష్ట, నష్టాలను తెలుసుకుని.. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు దృష్టి సారిస్తున్న యువనేత, మంత్రి నారా లోకేష్ బాబు ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. యువగళం పాదయాత్రతో రాష్ట్ర ప్రజల అభిమానాన్ని పొందడం ద్వారా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ రెడ్డి, పోతిరెడ్డి శివ, భానుకిరణ్, మహేష్, సూరి, కొండయ్య, ప్రకాష్, విజయ్, కరిముల్లా, శ్రీరాములు, సాయికృష్ణా రెడ్డి, మురళీ, లక్ష్మణ్, జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ భద్రత వారోత్సవాలకు సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఆర్టీవో మురళీధరన్ మరియు ఎం.వి.ఐలు రవీంద్ర నాయక్, హేమ కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ ఎం భాస్కర్ లు అతిథులుగా వచ్చి ట్రాఫిక్ నిబంధనలు మరియు నిబంధనలు పాటించకపోవడం వల్ల కలిగే నష్టాలు, ప్రాణ నష్టం వీటన్నింటినీ గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఎక్కువగా టూవీలర్ వాడేటువంటి వారు ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి అనేటువంటి విషయాల గురించి వివరంగా అందరూ తెలియజేశారు. కళాశాల కో ఆర్డినేటర్ గౌరీ శంకర్ మాట్లాడుతూ కళాశాల తరపున తమ విద్యార్థిని విద్యార్థులు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, చాలామందికి స్ఫూర్తిదాయకంగా తమ విద్యార్థిని విద్యార్థులు ఉంటారని క్రమ శిక్షణతోనే రోడ్డు మార్గం నందు భద్రతగా ఉంటారని తెలియజేశారు. కళాశాల మేనేజ్మెంట్ పృథ్వి నారాయణ మాట్లాడుతూ టూ వీలర్ పై ముగ్గురు అంతకుమించి నలుగురు ప్రయాణించడం క్రమశిక్షణ రాహిత్యమని అలా చేయడం వల్ల వారి ప్రాణాలతో పాటు ఎదురుగా ప్రయాణించే వారి ప్రాణాలు కూడా రిస్క్ లో పెట్టినట్టు అవుతారని కావున టూ వీలర్ పై ఒకరు లేదా ఇద్దరు మాత్రమే ప్రయాణించాలని పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది దావీద్, మౌనయ్య, శారద భవాని మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






## దీనబంధు ఆశ్రమంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### ఎమ్మెల్సీ సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి ఆశ్రమ వాసులకు పండ్లు, స్వీట్లు,సరుకులు పంపిణీ

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల నియోజకవర్గం, లింగాల మండలం, లింగాల గ్రామంలో ఉన్న దీనబంధు ఆశ్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు, స్వీట్లు వారికి కావాల్సిన సరుకులు అందించిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి,కుమారుడు భూమిరెడ్డి మణికంఠ రెడ్డి అనంతరం వృద్ధాశ్రమం లో ఉన్న వృద్ధులను పలకరిస్తూ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం వృద్ధా శ్రమంలోని వృద్ధులు వారి సమస్యలు భూమిరెడ్డి ఉమాదేవి దృష్టికి తీసుకురావడం జరిగింది.వారి సమస్యలు విన్న ఉమాదేవి శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ద్వారా వీరి సమస్యలన్నిటిని ప్రభుత్వం, అధికా రుల దృష్టికి తీసుకెళ్లి అలాగే పింఛన్ కూడా ఏర్పాటు చేయిస్తానని ఆమె వారికి హామీ ఇవ్వడం జరిగింది.

# రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి. ఎం వి ఐ రంగనాయకులు




ప్రజాభూమి,బుట్టాయగూడెం.

ప్రతి ఒక్కరు రహదారి భద్రతా నియమాలను పాటించి, సురక్షితంగా ప్రయాణించాలని జంగారెడ్డిగూడెం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ఎస్. రంగనాయకులు అన్నారు. రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో గురువారం ఆటో యూనియన్ ,మ్యాక్స్ క్యాబ్ యూనియన్ , టాక్సీ స్టాండ్ సభ్యుల సమక్షంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ రంగనాయకులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణం రోడ్డు భద్రత నియమాలను పాటించకపోవడం అన్నారు. రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు సంపూర్తిగా తెలుసుకుని, పాటించాలని సూచించారు. యూటర్న్ తీసుకునేటప్పుడు చుట్టూ ఉన్న వాహనాలను గమనించకపోవడం వలన కూడా ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. వాహన చోదకులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. అసిస్టెంట్ ఎం వి ఐ సురేష్ బాబు మాట్లాడుతూ వాహనాన్ని నడుపుతూ మొబైల్ ఫోన్లో మాట్లాడటం, అధిక స్పీడ్ తో నడపడం వలన కూడా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. స్థానిక ఏఎస్ఐ కె.సోమరాజు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. మైనర్లు వాహనాలను నడపడం వలన కూడా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుందని, ప్రతి తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలను ఇవ్వకుండా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా రోహిణి ప్రిన్సిపాల్ కె రామకృష్ణ, కె ఆర్ బి ఆటో యూనియన్ ప్రెసిడెంట్లు తీగల గోపాలకృష్ణ, జాలపర్తి నాగు, సయ్యద్ బాజీ, ఆటో డ్రైవర్ అండ్ ఓనర్స్ మ్యాక్సీ క్యాబ్ కు చెందిన డ్రైవర్లు హాజరయ్యారు.

# ఆదర్శనీయుడు నేతాజి సుభాష్ చంద్రబోస్

ప్రజాభూమి, తడికలపూడి




స్వాతంత్ర్య సమరయోధులు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆదర్శనీయుడని తడికలపూడి ఎస్సై చెన్నారావు అన్నారు. జయంతి సందర్భంగా కామవరపుకోట మండలం తడికలపూడి పోలీస్ స్టేషన్ లో సుభాష్ చంద్రబోస్ నివాళులు పోలీసలు అర్పించారు. ఈ కార్యకరంలో ఎస్ఐ చిన్నారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్లు తనిఖీలలో పాల్గొన్న శాసనసభ్యులు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలంలోని బర్రింకలపాడు గ్రామం నుండి రీవెరిఫికేషన్ పింఛన్లు కార్యక్రమం వెరిఫికేషన్ వైద్య బృందం పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్, ఏఎన్ఎం వారు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబానికి జెకేసి ట్రస్ట్ వితరణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం




మండల పరిధి పెద్దమట్ట పల్లి గ్రామంలో సున్నం వెంకటరమయ్య (63) బుధవారం మరణించడం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులకు జమాల్ ఖాన్ ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సాయంని గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రామారావు, సర్పరాజు, మల్లిఖార్జునరావు, సిద్దు, శేఖర్, అది, గొంది చంద్రయ్య, మోదుగు వెంకన్న బాబు, గడ్డం కృపారావు, బొర్రా నరేష్ తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులు బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలంటే విద్య ద్వారానే సాధ్యం

ప్రజాభూమి,టి.నరసాపురం.

బాల బాలికలు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ జెడ్పిటిసి నల్లూరి వెంకట చలపతిరావు ఆకాంక్షించారు. టి నరసాపురం మండల ప్రధాన కేంద్రంలోని ఫౌండేషన్ ప్లస్ , జడ్పీహెచ్ ప్లస్ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని మాజీ జెడ్పిటిసి నల్లూరి వెంకట చలపతిరావు గురువారం నిర్వహించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకుని నల్లూరి వెంకట చలపతిరావు మాట్లాడుతూ 800 మంది విద్యార్థిని,విద్యార్థులను ఒక ట్రస్టు ద్వారా చదివిస్తున్నట్లు తెలిపారు. బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలంటే చదువు ఒకటే మార్గమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ 2047 సాధించడమే లక్ష్యంగా చేసుకుని మన రాష్ట్రా ప్రజలకు ముందస్తు భవిష్యత్తును నిర్మించే విధంగా పరిపాలనందిస్తున్నారు. అదేవిధంగా మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్న మౌళిక సదుపాయాలను పరిపూర్ణంగా ఉపయోగించుకుని బాలబాలికలు చదువుకోవాలని, చదువుకునే సమయంలో పుస్తకాలు, పెన్నులు, తదితర అవసరాలు ఏమైనా ఉంటే విద్యార్థుల అవసరాలను తీర్చే దిశగా కృషి చేస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, కేకులు పంచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పిన్నమనేని మధు కొండపల్లి రవి తదితరులు పాల్గొన్నారు




# ఆయన పిలుపే ప్రభంజనం... ఆయన గెలుపే జన సంక్షేమం..

## రాష్ట్ర ప్రగతి.టిడిపి మహిళా నేత కొవ్వాసి జగదీశ్వరి..

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



రాష్ట్ర రాజకీయాలలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదర్శంగా నిలుస్తారని, ఆయన పిలుపే ఒక ప్రభంజనం అని, ఆయన గెలుపు రాష్ట్రప్రగతికి, ప్రజా సంక్షేమానికి చుక్కాని లాంటిదని పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు కొవ్వాసి జగదీశ్వరి అన్నారు. బుట్టాయగూడెంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను కొవ్వాసి జగదీశ్వరి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. అనంతరం భారీ కేకును కట్ చేసి నారా లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంసం, విద్వేషాలతో బుసలు కొడుతున్న అసమర్థుల పాలనను అంతం చేయడానికి ముందుకొచ్చిన ధీశాలి లోకేష్ బాబు అని కొనియాడారు. తెగించి మాట్లాడే వారు, కాలుదువ్వి పోరాడేవారు లేక, ప్రశ్నించే వాడే కరువైన పరిస్థితుల్లో తానున్నానంటూ లోకేష్ బాబు ముందుకు వచ్చారని అన్నారు. మాట్లాడితే కేసులు, రోడ్డెక్కితే దాడులు జరిగే పరిస్థితుల్లో లోకేష్ బాబు రొమ్ము చరిచి, బరిలోకి దిగారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అడుగడుక్కి అడ్డంపడే జీవోలను తొక్కుకుంటూ, వ్యవస్థలను నెట్టుకుంటూ, నమ్మిన క్యాడర్ ను భుజం తట్టి ప్రోత్సహించుకుంటూ, రాష్ట్ర మొత్తం పర్యటించారని చెప్పారు. లోకేష్ బాబు పర్యటన కేడర్ కు స్ఫూర్తిని, ప్రోత్సాహాన్ని, రాష్ట్ర ప్రజలకు భరోసాని ఇచ్చిందని అన్నారు. ఈ భరోసాయే ఎన్నికల్లో సునామీ సృష్టించి, కూటమి ప్రభుత్వానికి ఏకపక్ష విజయాన్ని చేకూర్చిందని అన్నారు. బాధ్యతలను బాధలను తన భుజానమోసి, ముందుండి తెలుగుదేశం పార్టీని నడిపించి, ముందన్నడు లేని విజయాన్ని సాధించి పెట్టిన ఘనత రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబుకి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో యువత ఆయన స్ఫూర్తితో ముందడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు ముఖ్య విజయ కుమార్ నాయక్, ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి బొరగం బొజ్జి దొర, తెలుగుదేశం పార్టీ నాయకులు ముచ్చిక నాగేశ్వరరావు, ముచ్చిక యోగేశ్వర దొర, చిలకమూడి సుధాకర్ రావు, మాటూరి ముసలయ్య, మందపాటి మోజస్, కుర్రం శ్రీనివాస్, పుసులూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా బుట్టాయగూడెంలో పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి, రాష్ట్ర మంత్రిగా లోకేష్ బాబు అందిస్తున్న సేవలు యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. గత ఎన్నికలలో పార్టీని విజయతీరాలకు చేర్చడానికి లోకేష్ బాబు చేసిన కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, జిసిసి డైరెక్టర్ మడకం కన్నపరాజు, జిల్లా అధికార ప్రతినిధి జారం చాందిని విద్యాసాగర్, టిడిపి సోషల్ మీడియా కన్వీనర్ మనెల్లి బాలు, మడకం రామకృష్ణ, తెల్లం వెంకటేశ్వరరావు, పైదా వసంతరావు, మానికల శ్రీను, దెయ్యాల కృష్ణమోహన్, కేరం వెంకటేశ్వరరావు, పూనెం మాలేశ్వరావు, బొబ్బర ఎలీషా, సిర్రా అబ్బులు, ముమ్మడివరపు రమణ, పఠాన్ రసూల్ ఖాన్, ప్రదీప్, వానపల్లి నాగరాజు, పుసులూరి అచ్యుతరావు, కళ్యాణ్,పరకోటి హరి, తదితరులు పాల్గొన్నారు.

# దొరమామిడిలో రాష్ట్ర మంత్రి లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.

మండలంలోని దొరమామిడిలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలలో పార్టీ నేతలు పలువురు మాట్లాడుతూ విద్యావంతుడైన లోకేష్ బాబు తండ్రి అడుగుజాడలలో ప్రజాసంక్షేమానికి, రాష్ట్ర ప్రగతికి ప్రాధాన్యతనిస్తూ సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని యువ నాయకత్వానికి లోకేష్ బాబు స్ఫూర్తిగా నిలుస్తారని తెలిపారు. లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా 10 కేజీల భారీ కేక్ ని కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# నేడు ధాన్యం కొనుగోలు చేస్తున్న అధికారులు - ఆనంద పడుతున్న రైతాంగం

ప్రజాభూమి, వి.ఆర్.పురం

మండలంలోని పెదమట్టపల్లిలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గత పది రోజులుగా ధాన్యం కొనుగోలు చేయకుండా అధికారులు నిలిపి వేయడం జరిగింది. మండల పరిధిలోని చాలా గ్రామాల రైతులు వారు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తెచ్చి కొనే నాదుడు లేక దిక్కు తోచని పరిస్థితిలో అక్కడే ధాన్యం బస్తాలను కుప్పలుగా పేర్చి ఎదురుచూస్తున్నారు. దీనిని రైతుల ద్వారా తెలుసుకున్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పులి.సంతోష్ కుమార్ వెంటనే స్పందించి పార్టీ నాయకత్వం ద్వారా సంబంధిత రైతులను సమీకరించి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిన్న ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. దానికి స్పందించిన అధికారులు గురువారం వెంటనే కొనుగోలు కేంద్రం తెరిచి అక్కడకు వచ్చినటువంటి ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ధాన్యం అమ్ముకుంటున్న రైతులు వారి సమస్య పరిష్కారం అవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రమాద భరితంగా మారిన అన్నవరం లోలెవల్ వంతెన

- ఈ లోలెవల్ వంతెన వల్ల ఇబ్బందులు పడుతున్న గిరిజనులు.
- వంతెన వల్ల ఆర్టీసీ బస్ తిరగక అవస్థలు పడుతున్న ప్రజలు.
- ఎప్పటికీ వంతెన నిర్మిస్తారా అని ఎదురుచూస్తున్న గిరిజనులు
- ఈ ఏడాది వరదలలోపు వంతెన నిర్మించకపోతే దాదాపు నలభై గ్రామాలకు రాకపోకలు స్తంభిస్తాయి.





ప్రజాభూమి, వి.ఆర్.పురం

మండల పరిధిలోని ఉమ్మడివరం అన్నవరం గ్రామాల మధ్య గల వాగుపై నిర్మించిన తాత్కాలిక లో లెవెల్ వంతెన ప్రమాద భరితంగా మారింది. ఈ లో లెవెల్ వంతెన క్రింద ఉన్న మట్టి అంతా కొట్టుకుపోయి డొల్ల కింద ఏర్పడి పైన నిర్మించిన స్లాబ్ కూలిపోఇంది. దీని ప్రభావంతో ఆ వంతెన పైనుంచి హెవీ వెహికల్స్ గాని, త్రీ వీలర్ వాహనాలు గాని తిరగటానికి అవకాశం లేకుండా పోయింది. ద్విచక్ర వాహనాలు సైతం ఈ వంతెన పైనుంచి ఆచితూచి నెమ్మదిగా తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. డొల్లగా మారిన ఈ వంతెన ఎప్పుడు ఏ ప్రమాదం తెచ్చి పెడుతుందోనని ఈ ప్రాంత గిరిజనులంతా భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఇటీవల ఒక ద్విచక్ర వాహనదారుడు అటుగా ప్రయాణిస్తూ అదుపుతప్పి వాగులో పడిపోయాడు, ప్రాణా ప్రాయం ఏమి జరగకపోయిన ప్పటికీ స్వల్ప గాయాలతో ఆయన బయటపడ గలిగాడు. గత నాలుగు సంవత్సరాల నుండి హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని వివిధ రాజకీయ పార్టీలు, గిరిజన సంఘాలు గతంలో ఆందోళనలు చేశాయి. దీంతో అప్పటి ప్రభుత్వం తాత్కాలిక వంతెనను నిర్మించింది. అట్టి వంతెన నిర్మాణంలో లోపం వలన వంతెనకు ఇరువైపులా కాంక్రీట్ సైడ్ వాల్స్ ఏర్పాటు చేయకుండా, మట్టి నింపి సీసీ వేయడం వలన, గత వరదలో మొత్తం కొట్టుకు పోవడం జరిగింది, దీనివలన బరువు గల వాహనాలు ఇటు అటు తిరిగే పరిస్థితి లేదు, ఇంకా కొంత కాలానికి 108 కూడా తిరిగే పరిస్థితి ఉండదని, ఎప్పటికీ వంతెన నిర్మిస్తారని స్థానిక గిరిజనులు ప్రశ్నిస్తు న్నారు. ప్రస్తుతం మూడు సంవత్సరాల నుండి బస్సు తిరిగే పరిస్థితి లేదని, దీనివలన చదువుల కోసం వెళ్లాల్సిన విద్యార్థులు అదేవిధంగా అనారోగ్య కారణంగా రాజమండ్రి హాస్పిటల్ కి వెళ్లాల్సిన ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ పనులకు సంబంధించి ఎరువుల బస్తాలు తీసుకువెళ్లాలన్నా, దానితో పాటుగా రైతులు పండించిన వరి ధాన్యం, మిర్చి లాంటి పంటలను తీసుకువెళ్లాలన్నా, తీవ్రమైన సమస్యను మండల రైతులు ఎదుర్కొంటున్నారని గిరిజన సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని సుమారు 30 నుంచి 40 గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి ప్రభుత్వ కార్యాలయాలకు రావాలన్నా, నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయడానికి రావాలన్నా ఇది ప్రధానమైన వంతెన. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అన్నవరం బ్రిడ్జి పై హైలెవల్ వంతెన నిర్మాణానికి మట్టి సాయిల్ టెస్ట్ చేసారు, ఈ మట్టి సాయిల్ టెస్ట్ చేసి దాదాపు మూడు నెలలు అయింది, ఈ లోపు ఎటువంటి ప్రమాదాలు జరగక ముందే, వచ్చే గోదావరి వరదలలోపు బ్రిడ్జి నిర్మాణం చేపడితే బావుంటుందని పలువురు మండల ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి త్వరితగతిన అన్నవరం వాగుపై వంతెన నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





ప్రజాభూమి
కాకినాడ

# పారిశుద్ధ్య పనుల పరిశీలన చేసిన నగర కమిషనర్

## నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన నగరపాలక సంస్థ కమిషనర్ భావన

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ప్రజాసమస్యల పరిష్కారం, పారిశుధ్య పనుల తనిఖీల్లో భాగంగా కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ గురువారం తెల్లవారుజాము నుంచి పలు ప్రాంతాల్లో పర్యటించారు. నగరంలోని పీఆర్ కళాశాల రోడ్డులోని శాంతినివాస్ లాడ్జి, పాత బస్టాండ్ ప్రాంతాల్లో పారశుధ్య పనులను పరిశీలించారు. రోడ్లపై చెత్త తొలగింపు, రహదారులు, డ్రెయిన్లు శుభ్రపరచడం, సిల్ట్ తొలగింపు పనులను పరిశీలించారు. చెత్త, మురుగునీరు నిలిచిపోకుండా చూడాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమకు చేయూత: టీడీపీ నేత గంగాధర్

ప్రజా భూమి తుని



పాడి రైతులకు ప్రోత్సహకాలు అందించి పాడిపరిశ్రమను లాభదాయకం చేయాలన్న సంకల్పంలో కూటమి ప్రభుత్వం ఉందని టీడీపీ నేత మంతిన గంగాధర్ అన్నారు.తుని మండలం రాపాకలో ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసిన పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గంగాధర్ ప్రభుత్వ ప్రోత్సహకాలు అందిపుచ్చుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని కోరారు.అనంతరం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గెదేలు, మేకలకు సంబందించిన మందులను మంతిన గంగాధర్ రైతులకు అందజేసారు.ఈకార్యక్రమంలో కూటమి నాయకులు కూడ పాల్గొన్నారు

# ఆర్థిక సంఘం నిధులు విడుదలకై కృషి చేస్తా -ఎమ్మెల్యే నానాజీ

ప్రజాభూమి,కాకినాడ రూరల్



మండలంలోని పంచాయతీ ఎన్నికలు జరగని ఆరు గ్రామాలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడానికి కృషి చేస్తానని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. స్థానిక గుడారిగుంటలో ఎమ్మెల్యే కార్యాలయంలో రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కోరుతూ వినతి పత్రాన్ని ఎమ్మెల్యే నానాజీకి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 15వ ఆర్థిక సంఘం నిధులు మళ్లించడంతో గ్రామాలలో తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి కనీస వసతులు కరువయ్యాయని అన్నారు. కాకినాడ నగరపాలక సంస్థలో విలీన ప్రతిపాదన ఉన్న ఈ ఆరు గ్రామాలకు పంచాయతీ ఎన్నికలు జరగని కారణం చేత 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్ర ప్రభుత్వం నిలుపుదల చేసిందని అన్నారు .చట్ట ప్రకారం ఈ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించి ఎన్నికైన ప్రజాప్రతినిధుల తీర్మానాన్ని అనుసరించి విలీనం చేయాలా లేదా అనేది నిర్ణయించాల్సి ఉందని అన్నారు. ఈ గ్రామాలకు ఇంటి పన్నులే ఆదాయ వనరుగా ఉండి పారిశుధ్య కార్మికులకు జీతాలు కూడా చెల్లించలేని స్థితి నెలకొంది అని అన్నారు. విలీనంపై కొందరు గ్రామస్తులు న్యాయస్థానంలో వ్యాజ్యంతో వేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి ఈ విషయాలను తీసుకువెళ్లి ఆర్థిక సంఘం నిధులు విడుదలకు కృషి చేస్తానని హామీని ఇచ్చారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో చింతపల్లి సుబ్బారావు,ప్రసాద్ నాయుడు,రాజా, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, దాసరి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# రమణయ్యపేటలో నేతాజీకి ఘన నివాళి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం రూరల్ మండల భారతీయ జనతా పార్టీ. కార్యాలయంలో భారత స్వాతంత్ర్య పోరాట యోధుడు,ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు,జైహింద్ అని నినదించిన దేశ భక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి సందర్భంగా గురువారం రూరల్ మండలం పార్టీ కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కి ఘన నివాళులు అర్పిస్తున్న బీజేపీ సీనియర్ నాయకులు పతివాడ. వెంకటేశ్వరరావు, మండల పూర్వ అధ్యక్షులు కూరాకుల.రాజా యువ మోర్చా అధ్యక్షుడు గరికి.నాగు సాపశెట్టి.లోవరాజు మహిళా నాయకురాలు తమరాల. సత్యవతి మండల నాయకులు తదితరులు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

# సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతమాత పూజలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఘనంగా గణతంత్రం ఉత్సవాలు నిర్వహించుకునేందుకు ముందుగా ఆ వేడుక దృష్టిలో ఉంచుకుని జనవరి 12 వ తేదీ స్వామి వివేకానంద జయంతి నుండి జనవరి 26 తేదీ గణతంత్ర దినోత్సవం వరుకు సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా భారత మాత పూజలు జరుగుతున్నాయని అందులో భాగంగా ఏలేశ్వరం నగరం లో కూడా ఏర్పాటు చేసామని కాకినాడ జిల్లా సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ పడాల రఘు అన్నారు. మండలం కేంద్రమైన ఏలేశ్వరం లో జరిగిన భారత మాత పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచానికి నాగరికత నేర్పిన పుణ్య భూమి మన భారత దేశం అన్నారు . గొప్ప సంస్కృతి సాంప్రదాయాలు ఉన్న మన దేశాన్ని ధర్మాన్ని అనుసరించడం ప్రతి భారతీయుడి కర్తవ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఖండ జోన్ ధర్మ ప్రచారక్ పడాల రాంబాబు, మండల కన్వీనర్ కూరాకుల రాజా, గ్రామ కన్వీనర్, ధార్మిక జట్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# "యువగళం"తో అధికారంలోకి తేదేపా..క్లిష్ట పరిస్థితుల్లో లోకేష్ నాయకత్వం అమోఘం..

## కో ఆర్డినేటర్,మాజీ ఎమ్మెల్యే "పిల్లి"

ప్రజాభూమి,కాకినాడ రూరల్

ఎన్నికలకు ముందు పాదయాత్ర చేసి ప్రజల మన్ననలను పొందిన నాయకుడు,మంత్రి నారా లోకేష్ అని మాజీ ఎమ్మెల్యే పిల్లిఅనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. వలసపాకలలోని తమ నివాసంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులమధ్య మానవ వనరులు అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖా మంత్రి , తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా కేకు కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంత్‌రం వారు మాట్లాడుతూ కుప్పంలో గత ఏడాది జనవరి 27న లోకేష్ యువ గళం పాదయాత్ర ప్రారంభించా రన్నారు. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజక వర్గాలు,2028 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు



పాదయాత్ర చేసి 3,132 కిలో మీటర్లు నడిచారన్నారు. అలుపనేది లేకుండా పాదయాత్ర లో అడుగడుగునా ప్రజల సమస్యలు వింటూ ప్రతీ ఒక్కరి సమస్యను నమోదు చేసుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియా డారు.అక్రమ కేసులు బనాయించి అధినేత చంద్రబాబు ను అరెస్టు చేసినప్పుడు పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయ పరిచి దిశానిర్దేశం చేసిన తీరు అమోఘమని కొనియా డారు. ప్రజా దర్బార్ ద్వారా ఎన్నో సమస్యలు పరిస్కరి స్తున్నారని ప్రజాదర్బార్ ద్వారా మిగతా పార్టీలకు ఆదర్శంగా నిలిచాడని అన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి లోకేష్ యువ గళం పాదయాత్ర ముఖ్య కారణమని అన్నారు.పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కొంటూ వారి సమస్యలను పరిష్కరిస్తు న్నరని లోకేష్ ఆధ్వర్యంలో చేపట్టిన తెదేపా సభ్యత్వ నమోదు రికార్డు స్థాయిలో కోటి కి పైగా సభ్యత్వాలు నమోదు చేసి వారందరికీ ఒకే ధపాలో బీమా ను క్లెయిమ్ చేయించి తండ్రికి తగ్గ తనయుడిగా తాతకు తగ్గ మన వడిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఐటీ, విద్యా వ్యవస్థలో మార్పుకు శ్రీకారం చుట్టిన ఘనత లోకేష్ కి దక్కిందన్నారు. అనంతరం కాకినాడ జిల్లా పార్టీ కార్యా లయంలో నిర్వహించిన ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్సి ఎన్నికలపై అవగాహన సదస్సు, నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, కేకు కటింగ్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి అధికారులతో పాటు ప్రజలు ప్రజాప్రతిని కూడా తోడ్పడాలి...

## ఏలేశ్వరం మండలాధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.

గ్రామాభివృద్ధికి ప్రజా ప్రతినిధులు ప్రజలతో పాటు అధికారులు కూడా తోడ్పాటు ఉంటే ఆ పంచాయతీ అభివృద్ధి వేగంగా జరుగుతుందని ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి అన్నారు. ఏలేశ్వరం మండలం రమణయ్యపేట గ్రామంలో ఉన్న అడవి రాజులు బాబు ఆలయం ఆవరణలో గురువారం జరిగిన గ్రామ అభివృద్ధి గ్రామసభకు సర్పంచ్ ములగ పాటి సునీత రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి



నరసింహమూర్తి ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు విశేషంగా కృషి చేస్తే అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని అన్నారు.నాయకులు చల్లా రాజారావు బోర సత్యనారాయణ (ఎంపీటీసీ) మండల అభివృద్ధి అధికారి సూర్యనారాయణ ఉప సర్పంచ్ పాలక వర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శి సిబ్బంది స్కూల్ సిబ్బంది మహిళలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు



# నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ సతీమణి లక్ష్మీదేవి

## యువగళం పాదయాత్రలో ముఖ్య పాత్ర పోషించిన లోకేష్ క్లిష్ట పరిస్థితుల్లో లోకేష్ నాయకత్వం అమోఘం."

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఈరోజు యువ నాయకుడు ఐటీ శాఖ మంత్రి లోకేష్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ సతీమణి లక్ష్మీదేవి

పిఠాపురం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో లక్ష్మీదేవి మాట్లాడుతూ వాట్ ఆఫీస్ లో కేక్ కట్ చేసి స్థానిక పిఠాపురం గవర్నమెంట్ హాస్పటల్ వృద్ధులకు వికలాంగులకు చంటి పిల్లల తల్లిలకు బేబీ కిడ్స్ ఫ్రూట్స్ లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ సతీమణి లక్ష్మీదేవి ఇవ్వడం జరిగింది అదేవిధంగాఎన్నికలకు ముందు పాదయాత్ర చేసి ప్రజల మన్ననలను పొందిన నాయకుడు,మంత్రి నారా లోకేష్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులమధ్య మానవ వనరులు అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖామంత్రి , తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా కేకు కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.





అనంతరం వారు మాట్లాడుతూ గత ఏడాది జనవరి 27న లోకేష్ యువ గళం పాదయాత్ర ప్రారంభించారన్నారు. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజక వర్గాలు,2028 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు పాదయాత్ర చేసి 3,132 కిలో మీటర్లు నడిచారన్నారు.అలుపనేది లేకుండా పాదయాత్ర లో అడుగడుగునా ప్రజల సమస్యలు వింటూ ప్రతీ ఒక్కరి సమస్యను నమోదు చేసుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.అక్రమ కేసులు బనాయించి అధినేత చంద్రబాబు ను అరెస్టు చేసినప్పుడు పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయ పరిచి దిశానిర్దేశం చేసిన తీరు అమోఘమని కొనియాడారు.ప్రజా దర్బార్ ద్వారా ఎన్నో సమస్యలు పరిస్కరిస్తున్నారని ప్రజాదర్బార్ ద్వారా మిగతా పార్టీలకు ఆదర్శంగా నిలిచాడని అన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి లోకేష్ యువ గళం పాదయాత్ర ముఖ్యకారణమని అన్నారు.పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కొంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నరని లోకేష్ ఆధ్వర్యంలో చేపట్టిన తెదేపా సభ్యత్వ నమోదు రికార్డు స్థాయిలో కోటి కి పైగా సభ్యత్వాలు నమోదు చేసి వారందరికీ ఒకే ధపాలో బీమా ను క్లెయిమ్ చేయించి తండ్రికి తగ్గ తనయుడిగా తాతకు తగ్గ మనవడిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఐటీ, విద్యా వ్యవస్థలో మార్పుకు శ్రీకారం చుట్టిన ఘనత లోకేష్ కి దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాల, నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా , కేకు కటింగ్ కార్యక్రమాల్లో మున్సిపల్ కౌన్సిలర్ అల్లవరపు నగేష్ నల్ల శ్రీను, రాయుడు శ్రీనుబాబు వాళ్ళ బంగారుబాబు పంపన బోయిన అన్నపూర్ణ నీటి సంఘం అధ్యక్షులు సోము సత్తిబాబు, కొండేపూడి ప్రకాష్ అల్లు మల్లి విజయకుమార్ గాయత్రి వరద సత్తిబాబు బర్ల అప్పారావు డైరెక్టర్ పద్మసీనియర్ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

# ప్రభుత్వ పధకాలను పేదలకు చేరువ చేయండి

## అధికారులకు యనమల దిశానిర్దేశం

ప్రజా భూమి తుని

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు పారదర్శకంగా ప్రతి నిరుపేద ముంగిట నిలవాలని అదే ప్రభుత్వ అభిమతమని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు.తేటగుంట క్యాంప్ కార్యాలయంలో ఇవాళ రెవిన్యూ, మున్సిపల్, హౌసింగ్ తదితర శాఖల అధికారులు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో యనమల అధికారులకు మార్గనిర్దేశం చేసారు. ఎమ్మెల్యే యనమల దివ్య బాధ్యతను చేపట్టిన తర్వాత ఈఏడునెలల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను శాఖలవారీగా సమీక్షించిన యనమల కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 17 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.నిరుపేద సొంతింటి క్లా సాకారం చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, అర్బన్ లో రెండు సెంట్లు చొప్పున నివాస స్థలాలు ఇవ్వాలని నిర్ణయించిందని

తుని నియోజకవర్గంలో ఆదిశగా పట్టాల పంపిణీకి ఫ్రీ ఓల్డ్ భూములను నిర్ధారించాలి రెవిన్యూ అధికారులను ఆదేశించారు.ఇళ్ళ స్థలాలకు అర్హతలే ప్రామాణికంగా



ఉండాలన్నారు.తుని, మున్సిపాలిటీకి 150 ఇళ్ళు మంజూరైనట్లు ఆయన తెలిపారు.అనాదరైజ్డ్ ఇళ్ళను గుర్తించి వాటిని రెగ్యులైజ్ చేయాలని అధికారులను ఆదేశించారు.ఈసమావేశంలో పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రావు,తహాశీల్దార్లు ప్రసాదరావు,మురార్జీ తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ నంబి నర్సింహయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

## ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజాభూమి,రంగవల్లి నగర్, జగ్గంపేట

ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిపిఐ (ఎం.ఎల్ )జనశక్తి రాష్ట్ర నాయకులు కామ్రేడ్ నంబి నరసింహాయ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రం, జగ్గంపేట శివారు, రంగవల్లి నగర్ లో ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు నేతృత్వంలో సంఘం శ్రేణులు కామ్రేడ్ నమ్మి నరసింహయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ కామ్రేడ్ నంబి నర్సింహయ్య తను నమ్మిన సిద్ధాంతం కోసం, పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన మానియుడన్నారు. భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం సాగిన పోరాటంలో ఎర్రజెండా చేతపట్టి చనిపోయేంతవరకు విడిచిపెట్టలేదన్నారు. తమ కుటుంబం అంతా ప్రజల కోసం అంకితమయ్యారని, తన కుమారుడు ప్రజల కోసం ప్రాణాలర్పించారని కొనియాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వా లు నేడు ప్రజా, కార్మిక, రైతాంగ



వ్యతిరేక విధానాల అవలంబిస్తూ కార్పొరేట్ శక్తుల కోసం పనిచేస్తు న్నారన్నారు. ప్రజల కోసం పోరాడుతున్న అనేకమంది ని అక్రమ కేసులు, నిర్బం ధాలు, ఎన్కౌంటర్లతో అణిచి వేస్తున్నారని ఆరోపించారు. దేశంలో దోపిడి, పీడన, అసమానతలు పోకుండా ఉద్యమాల్ని అంతం చేయలేరు అన్నారు. ప్రజలు గమనించాలని, అధిక ధరలు, నిరుద్యోగం, అసమానతలు వంటి సమస్యలు పరిష్కారం కోసం ప్రజల పోరాడాలని, పోరాడే వారికి మద్దతుగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్సిఎస్ నాయకులు కర్నాకుల రామలింగేశ్వరరావు, డివిజన్ నాయకులు దేశెట్టి సురేష్, డాన్ శ్రీను, కొండేపూడి మంగమ్మ, అర్జున్ పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ, మానవ వనరుల శాఖ, విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు పుట్టిన రోజు వేడుకలను మండల టీడీపీ, ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రేఖపల్లి గ్రామంలోని, టీడీపీ కార్యాలయం వద్ద, జంక్షన్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద పుట్టిన రోజు కేకును కట్ చేసి, అందరికి పంచి, టపాసులు కాల్చి వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా టీడీపీ ప్రధాన కార్యదర్శి బుర్రక కన్నారావు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ మాట్లాడుతూ తండ్రి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాటలో నడుస్తూ, యువ గళం పాదయాత్రలు మార్పు కోసం 226 రోజులూ,3,132 కీ.మీ. పాదయాత్రతో ప్రజల కోసం నిరంతరం కృషిచేసి విజయం సాధించారని అన్నారు. తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసిన యువతేజం నారా లోకేష్ బాబు కి వి ఆర్ పురం ఎన్డీయే కూటమి మండల కమిటీ మరియు కార్యకర్తలు ప్రజలందరి తరపున శ్రీ నారా లోకేష్ బాబు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి ముత్యాల రామారావు, టిడిపి మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాస్, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు అకోజు భాగ్యలక్ష్మి, ఐటీడీపీ కన్వీనర్ ముత్యాల సిద్దు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాశరావు, మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్, ముత్యాల రమేష్, దేవస్థానం చైర్మన్ బొర్రా ఆదినారాయణ, బూత్ కన్వీనర్ ఆకోజు రంగాచారి, జనసేన పార్టీ కోట్ల మోహన్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి బురక సారయ్య, వీర్ల శ్రీను, యూత్ నాయకులు పెట్టా శివ, ముసురు రామారావు, నాలారపు దుర్గారావు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో పెట్టుబడుల వరదకు రథసారధి నారా లోకేష్

ప్రజాభూమి శంఖవరం :



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి విప్లవత్మకమైన రీతిలో పెట్టుబడుల వరద రావడానికి సూత్రధారి, రథసారథి రాష్ట్ర మానవ వనరులు, ఐటి శాఖామంత్రి నారా లోకేష్ అని ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ అన్నారు. మండల కేంద్రం శంఖవరంలోని టిడిపి నేత పర్వత సురేష్ స్వగృహంలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలను పలువురు టిడిపి నేతలు, కార్యకర్తల సమక్షంలో సురేష్ కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పర్వత సురేష్ మాట్లాడుతూ గత వైసిపి పాలకుల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనుకంజలో పడిపోయిందని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి అన్ని శాఖల అధికారులను సమన్వయ పరుచుకుంటూ అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లతో పాటు నారా లోకేష్ కు దక్కుతుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఉన్న కంపెనీలే ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని, ఇటువంటి గడ్డు పరిస్థితిలను ధీటుగా ఎదుర్కొని కూటమి ప్రభుత్వం పాలనలో నారా లోకేష్ చురుకుధనంతో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కంపెనీలు పెట్టుబడుల వరదలతో రాష్ట్రానికి తరలి వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని భవిష్యత్ తరాల అవసరాలను తీర్చేందుకు తగిన రీతిలో అభివృద్ధి చేయడం, నిరుద్యోగ సమస్యను పారద్రోలడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు ఈగల దేవుళ్ళు, బొమ్మిడి సత్యనారాయణ, రాజాల చిట్టిబాబు, బండారు సురేష్, పలివెల సతీష్, బొర్రా వాసు, జట్లా శ్రీను, రౌతు శ్రీనివాసరావు, కొల్లుబోయిన రాజు, కనిగిరి సుబ్రహ్మణ్యం, పిల్లా శ్రీను, బొర్రా వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## వేలేరుపాడు లో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, వేలేరుపాడు



మండల కేంద్రమైన వేలేరుపాడు లోని తెలుగుదేశం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళా కార్యకర్తలు విరివిగా పాల్గొని కేకును కట్ చేయటం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్, సీనియర్ నాయకులు శాఖమూరి సంజీవులు ప్రసంగిస్తూ, అతి చిన్న వయసులో ఎంతో ముందు చూపుతో పనిచేస్తున్న నారా లోకేష్ మరెన్నో జన్మదిన వేడుకలు చేసుకోవాల్సి ఉందని ఆకాంక్షించారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగం ,ఉపాధి తప్పనిసరి అని గ్రహించిన లోకేష్ ఎన్నో కంపెనీలను రాష్ట్రంలో ఏర్పాటుచేసి, ఉపాధి చూపటం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు. ఈ విధమైన ముందుచూపున్న నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ,మహిళా కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొండి

### - సీతంపేటలో పశు ఆరోగ్య శిబిరం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలు విజయవంతంగా నడుస్తున్నాయని, రైతులు ఈ పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యశాల వైద్యాధికారి యం రాజేశ్వరి కోరారు. గురువారం మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించి, అక్కడి పశువులకు వైద్యం నిర్వహించి, రైతులకు మందులు అందచేశారు. ఈసందర్భంగా పశు వైద్య అధికారి రైతులకు పశు సంతతి పెరుగుదల వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ, కావల్సిన వ్యాధులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## డిఎస్పీ రఘువీర్ పట్టణంలో షాపులు అకస్మిక తనిఖీ

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురం డిఎస్పి బి. రఘువీర్ రామచంద్రపురం పట్టణంలో పలు షాపుల్లో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ మేరకు గురువారం ఆయనగంజాయి నిర్మూలన , మాదక ద్రవ్యాలు ,మత్తు పదార్థాల నివారణలో భాగంగా పట్టణంలో ఆయా షాపులు , కిల్లి సిగరెట్ షాపులను ,ఆకస్మికంగా తనిఖీ చేసిసారు. ఈ సందర్భంగా షాపు యజమానులకు పలు హెచ్చరికలు జారీ చేశారు. షాపుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాలు,మారకద్రవ్యాలు అమ్మరాదని, అలాగని ఎవరైనా అమ్మి నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పని ఈ సందర్భంగా డిఎస్పి రఘువీర్ హెచ్చరించారు . కాగా గత సోమవారం రామచంద్రపురం నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రఘువీర్ నాలుగు రోజులు గడవకుండానే పట్నంలో షాపులపై తనికిలు నిర్వహించడం పట్ల గురువారం ఇక్కడ ఆయా చోట్ల చర్చనీయంగా మారింది .ఈయనతో పాటు తనికీల్లో రామచంద్రపురం ఎస్సై నాగేశ్వరరావు,ఇతర పోలీసు బృందం పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యం...!

**రామచంద్రపురంలో 200 మంది కి అన్నదానం, వస్త్ర దానం.**

**రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మంత్రి లోకేష్ కృషి స్ఫూర్తి దాయకం.**

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.**

ప్రజాభూమి,రామచంద్రాపురం.



పేదరికం లేని సమాజమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా అన్నదానం, వస్త్రదానం జరిగింది. రామచంద్రపురం లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో అనాథ శరణాయాలల్లో ఉన్న వృద్ధులు, అనాథలకు, అలాగే పారిశుద్ధ్య కార్మికులకు సుమారు 200 మందికి కోనసీమ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ వి వి ఎస్ ఎస్ చౌదరి (యండగండి చౌదరి) సౌజన్యంతో ఏర్పాటుచేసిన వస్త్రాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ మంత్రి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ పాలనలో మంత్రి లోకేష్ తనదైన ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. సుమారు 3 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి పార్టీకి జవసత్వాలు అందించారని ఆయన కొనియాడారు. విద్యాశాఖ మంత్రిగా తనదైన శైలిలో పాలనపై పట్టు సాధించి పెను మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. మరోపక్క రాష్ట్రానికి రెండు లక్షల కోట్లు పెట్టు బడులు వచ్చే విధంగా కృషి చేశారన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిని గాడిలో పెట్టేందుకు ఎనలేని కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఆరు మాసాల్లో గుంతలు లేని రోడ్లు నిర్మించామని మంత్రి సుభాష్ వెల్లడించారు. అనంతరం దివ్యాంగ చిన్నారులకు, పారిశుద్ధ్య కార్మికులకు అన్నదాన కార్యక్రమం చేశారు. సేవా భావంతో అన్నదానం, వస్త్రధానముకు సహకరించిన యండగండి చౌదరిని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం , జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా లో బంగారు కొండ ప్లస్ కమిటీ ఏర్పాటు

**గ్రామాల్లో పిల్లలు బరువు సక్రమంగా ఉన్నారో లేదో చూడాలి.**

**జిల్లా కలెక్టర్, పి. ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జిల్లా లో బంగారు కొండ ప్లస్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు. బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిడిపి వోలు, సూపర్వైజర్లు తో జిల్లా కలెక్టర్ బంగారు కొండ ప్లస్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ బంగారు కొండ ప్లస్ జిల్లా కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, జిల్లా జాయింట్ కలెక్టర్, వైస్ ప్రెసిడెంట్ గా వ్యవహరిస్తారని తెలిపారు. కమిటీ మెంబర్లుగా పిడి డిఆర్డిఏ, డీఎం సివిల్ సప్లైస్, సిపిఓ, జిల్లా పంచాయతీ అధికారిని నియమించామన్నారు. ఈ కమిటీ కన్వీనర్ గా మహిళా మరియు సంక్షేమ శాఖ అధికారి వ్యవహరిస్తారని తెలిపారు. పిల్లలలో రక్తహీనత, వయస్సుకు తగ్గ బరువు, ఎదుగుదల లేని పిల్లలకు బంగారు కొండ ప్లస్ కిట్లు పంపిణీ చేసి, పిల్లల ఆరోగ్యం మెరుగు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బంగార కొండ ప్లస్ కిట్లో తేనె, నెయ్యి, రాగి పిండి , వేరుశనగ చిక్కి, బెల్లం, పెసరపప్పు , కందిపప్పు ఉంటాయని తెలిపారు. బంగారు కొండ ప్లస్ లో ఉన్న పిల్లలందరిని పిల్లల బరువు పెరుగుతున్నారో లేదో వారానికి ఒకసారి పరిశీలించాలని తెలిపారు. రెండు నెలల వరకు చూసి బరువులో మార్పు రాకపోతే తగిన వైద్యం చేయించి, పిల్లలు ఆరోగ్యం మెరుగుపరిచే విధంగా చర్య తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో అంగన్వాడీ కార్యకర్తలందరూ పిల్లలు బరువులు పెరుగుతున్నారో లేదో సక్రమంగా చూడాలని తెలిపారు. బరువు పెరగని పిల్లలకు మెడికల్ చెక్ అప్ చేయించి, వారి ఆరోగ్యం మెరుగుపరిచే విధంగా చూడాలని అన్నారు. పిల్లలు రక్తహీనతను పూర్తిగా నివారించేందుకు పిల్లల తల్లిదండ్రు లకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు దగ్గరగా ఉన్న అంగన్వాడి సెంటర్స్ కి దగ్గర చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపా రు. సాక్షం అంగన్వాడి పథకం లో భాగంగా మరుగుదొడ్లు త్రాగునీటి సదుపాయం ఇంకుడు గుంటలు, భాషను వాటి గల కంప్లీట్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జాతీయస్థాయిలో సుపోషణ్ గ్రామ పంచాయతీల్లో 1000 గ్రామ పంచాయతీలు సెలెక్ట్ అయ్యాయని, జిల్లాలో 86 గ్రామ పంచాయతీలు బహుమతు లకు అర్హత చెందాయని తెలిపారు. పీఎం జన్మన్ ద్వారా గ్రామా ల్లో ఎస్ సి, ఎస్టి కులాలకు చెందిన వారికి అంగన్వాడి కేంద్రాల ద్వారా ఉచితంగా సర్వీస్ చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లలకు ఆధార్ కార్డు లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ స్త్రీ సంక్షేమ శాఖ పిడి కే. విజయ కుమారి, నోడల్ ఆఫీసర్, కే నాగలక్ష్మి, సిడిపివోలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని సువర్ణాంధ్రప్రదేశ్గా తీర్చి దిద్దమే కూటమి ప్రభుత్వం లక్ష్యం....!

**కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.**

**లోకేష్ కు ఉన్న అవగాహన పది శాతం కూడా జగన్కి లేదు.**

ప్రజాభూమి, రామచంద్రపురం.



రానున్న నాలుగున్నర ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని సువర్ణాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఎన్డిఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం కాజులూరు మండలం గొల్లపాలెంలో సీనియర్ టిడిపి నేత రాష్ట్ర నారా లోకేష్ యువజన ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ చంద్రు వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ 42వ పుట్టినరోజు పురస్కరించుకుని ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం, వైద్య శిబిరాలను మంత్రి సుభాష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రామచంద్రపురం నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సంబరాల అంబారాన్ని అంటాయని మంత్ర సుభాష్ అన్నారు.ప్రజా సమస్యలు పరిష్కారంతో పాటు రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని, ఇచ్చిన హామీల్లో భాగంగా 20 లక్షలు ఉద్యోగాలు బర్తీచేసేందుకు ఆయన కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదు ఏళ్ల వైసీపీ పాలనలలో రాష్ట్రం వెటిలేటర్ మీదకు వెళ్లిందని గత ఏడు నెలల కూటమి పాలనలో వెంటిలేటర్ నుండి బయటకు వచ్చిందని మంత్రి అన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపైనే దృష్టిపెట్టి పాలకొనసాగిస్తున్నారని అన్నారు. రెడ్ బుక్కు ఓపెన్ చేయకుండానే అవినీతిపరుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయని , ఎవరికివారు గదులకు పరిమితంగా మరికొందరైతే బయట ప్రాంతాలకు దూరంగా వెళ్లి బతుకుతున్నారన్నారు. గత వైసిపి పాలలో బూతులు తిట్టిన వారికి పదవులు ఇచ్చారని, నాడు అవాకులు శవాకులు పలికిన వారు సభ్య సమాజానికి దూరంగా వెళ్లి బతుకుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఏది ఏమైనా గత ఏడు నెలల కాలంలో రాష్ట్ర ప్రజలు ఆనందంగా రోడ్లపై తిరుగుతున్నారని, గత ఐదేళ్ల కాలంలో ఎన్నడూ చూడలేదని ఆయన అన్నారు. సంక్రాంతికి ముందే గుంతల రహదారులను హాటా హాటీన పూర్తి చేసి దూర ప్రాంతాల నుండి తమ సొంత గ్రామాలకు వచ్చిన ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేసామన్నారు. రాష్ట్ర మంత్రి లోకేష్ కు ఉన్న అవగాహన వైఎస్ జగన్కి పది శాతం కూడా లేదని సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇద్దరికీ డిబేట్ పెడితే పది నిమిషాల్లో జగన్ తిరిగి వెళ్ళిపోవడం ఖాయమని మంత్రి అన్నారు.విజయవాడ వరదల్లో వాగేదో నదేదో తెలియకుండా గేట్లు ఎత్తేసారని జగన్ అవగాహన లేకుండా మాట్లాడిన సందర్భాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. లోకేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్లో పాల్గొని కేక్ కటింగ్ చేశారు. అదేవిధంగా మెగా రక్తదాన శిబిరం, మెడికల్ క్యాంపును సందర్శించి పరిశీలించారు.సుమారు 41మంది దాతలు శిబిరానికి వచ్చి రక్తం దానం చేసారు.వీరందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమానికి వివిధ గ్రామాల ప్రజలు తరలిరాగా కూటమి నాయకులు, శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

**హాజరైన ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ,**

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోతెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలకు జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఒక నిబద్ధత కలిగిన యువ నాయకుడిగా పనిచేస్తూ ప్రభుత్వంలో మంత్రిగా ఈ రాష్ట్ర ప్రజలకు ఒక సుపరిపాలన అందిస్తున్న మా యువనేత లోకేష్ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఆదుకునేందుకు కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారిని ఆదుకునేందుకు ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యాన్ని కూడా కల్పిస్తు కార్యకర్తల కుటుంబానికి అండగా నిలుస్తున్నారని ఆయన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, మంగ రౌతు రామకృష్ణ, అడబాల భాస్కరరావు, జంపన సీతారామచంద్ర వర్మ, కుంచే రామకృష్ణ, కంటిపూడి సత్యనారాయణ, రేఖ బుల్లి రాజు, ముంద్రు ఎర్రబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, కంచుమర్తి రాఘవ, శిలామంతుల వీరబాబు, వేములకొండ జోగారావు, నకిరెడ్డి సూర్యవతి, మండిగ గంగాధర్, అక్కిన సుదర్శన్ రావు, ఉప్పలపాటి బుల్లి అబ్బులు, మండపాక వెంకటేశులు, దాట్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## బాలయ్యకు బికె ఘన స్వాగతం ఆప్యాయంగా పలకరించిన వైనం

ప్రజాభూమి, హిందూపురం

తన సినిమా దిగ్విజయం కావడంతో ఆ ఉత్సవాల్లో పాల్గొనేందుకు అనంతపురం వెళ్ళిన నందమూరి బాలకృష్ణను హిందూపురం ఎంపీ బికె పార్థసారథి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిరివు నడుమ ఆప్యాయత పలకరింపులు జరిగాయి.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 126 వ జయంతి వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోనిస్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ 126వ జయంతి కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో మొదట ఆయన చిత్రపటానికి మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ లు హాల్ గంగాధర్ రెడ్డి,వైస్ చైర్మన్ హఫీజ్, నూర్ భాషా రాష్ట్ర అధ్యక్షులు రసూల్, జేసీఎస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్, లు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఆంగ్లేయుల గుండెల్లో ఫిరంగులై పేలిన విప్లవ వీర కిశోరం చంద్రబోస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏర్వ వెంకట సుబ్బయ్య,కౌన్సిలర్ లు గండి రాము, ఖాదర్,కో ఆప్షన్ చంద్రమౌళి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ల భాస్కర్, నాయకులు హరి,రాయుడు, మొహమ్మద్,మెకానిక్ శేఖర్,శ్రీరాములు పాల్గొన్నారు.

## ఈసీ గంగిరెడ్డి జయంతి వేడుకలు
## ఈసీ గంగిరెడ్డి సేవలు మరువలేనివి :వైకాపా నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో మెకానిక్ శేఖర్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మామ డాక్టర్ ఈసీ గంగిరెడ్డి జయంతి సందర్భంగా కేక్ కట్ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, మాజీ చైర్మన్ రసూల్, మాజీ డైరెక్టర్ గంగాధర రెడ్డి , జెసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లె కిషోర్ లు హాజరై డాక్టర్ ఈసీ గంగిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం ఆయన జయంతి కేక్ ని కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ప్రజలుకు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఎంతోమంది చిన్న పిల్లల ప్రాణాలు కాపాడిన దేవుడు ఈసి గంగిరెడ్డి అన్నారు. డాక్టర్ ఈసీ గంగిరెడ్డి అంటే ఈ ప్రాంత ప్రజలకు ఒక నమ్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, వెంకటసుబ్బయ్య, ఆంజనే యులు, హరి, శ్రీరాములు, కౌన్సిలర్ ఖాదర్, రాయుడు, కో ఆప్షన్ మెంబర్ దాసర్ చంద్రమౌళి, దశరథ రామిరెడ్డి, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ

ప్రజాభూమి, పులివెందుల



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి పిలుపు మేరకు, గురువారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా,కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధృవకుమార్‌రెడ్డి పులివెందుల మండలా ధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలోని వివిధ కాలేజీల్లో రాజ్యాంగం గురించి విద్యార్థిని,విద్యార్థు లకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారత రాజ్యాంగం భారత ప్రజలమైన మనము మన భారతదేశాన్ని సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్య వ్యవస్థగా నిర్మించేందుకు పవిత్రదీక్షతో తీర్మానించి మన దేశ పౌరులందరికీ సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయాల్ని ఆలోచనా భావప్రకటనా మతవిశ్వాస ఆరాధనా స్వేచ్ఛను హెూదాల్లోనూ అవకాశాలలోను సమానత్వాన్ని సాధించేందుకు వ్యక్తి గౌరవాన్ని జాతీ ఐక్యత సమగ్రతను కల్పించే స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతృ త్వాన్ని పెంపొందించాలని తెలిపారు.మన రాజ్యాంగ నిర్ణాయక సభ లో 1949 నవంబర్ 26వ తేదీన ఈ రాజ్యాంగాన్ని స్వీకరించి శాసనీకరించి ఆమోదించి మనకు మనము సమర్పించుకుంటు న్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు,తూపల్లి రాజారెడ్డి, లక్ష్మి రెడ్డి,వినోద్ కుమార్ రెడ్డి, చందు కుమార్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారత జాతీయ సైన్యం అధినేతకు ఘన నివాళి
## - ప్రిన్సిపాల్ చెరసాల యోగాంజనేయులు

ప్రజాభూమి, వేంపల్లె



ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు భారత జాతీయ సైన్యాధిపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేటి భారతీయులకు ఎంతో ఆదర్శనీయుడు అభినందనీయుడని స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు పేర్కొన్నారు. కళాశాల చరిత్ర శాఖ, తెలుగు శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చరిత్ర శాఖాధ్యాపకులు బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులలో నేతాజీ అతిముఖ్యుడని స్వాతంత్రం సాధించడంలో ఆయన సేవలు ప్రశంసనీయమని అన్నారు. రెండవ స్వాతంత్రోద్యమంలో మన ప్రధాన ప్రత్యర్థి బ్రిటిష్ కష్ట కాలంలో ఉన్నప్పుడు వాటిని అనుకూలంగా మార్చుకొని తన జాతీయ సైన్యం ద్వారా బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన వీరుడని కొనియాడారు. అనంతరం తెలుగు శాఖ అధిపతి డాక్టర్ నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ జాతీయ ఉద్యమ వీరులను మనము నేటితరం ఆదర్శంగా తీసుకొని జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేట్ రిబ్బన్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ అరవింద్, లైబ్రరీ విభాగాధిపతి మాధవరావు, రాజారెడ్డి , ప్రసాద్, వినోద్, పీడి తేజేంద్ర , అధ్యాపక ఆధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదినం సందర్భంగా విద్యా సామాగ్రి పంపిణీ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



అడుగడుగునా అడ్డంకుల్ని, తీవ్రమైన అవమానాల్ని ఒంటిచేత్తో ఎదుర్కొంటూ, యువగళం- పాదయాత్ర ద్వారా పెనుసంచలనం సృష్టించి ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చి, ప్రత్యర్థుల గుండెలదిరేలా తన పదఘట్టనతో చీకటి పాలనను చీల్చిచెండాడి వెలుగుల రాజ్యం సృష్టించి, ప్రజాదర్బార్ ద్వారా రాష్ట్రప్రజల కష్టాలను కన్నీళ్ళను తుడుస్తూ, గత పాలనలో నిరాదరణకు గురైన యువతకు భరోసాగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు అండగా నిలబడి కోటి సభ్యత్వాల కుటుంబసభ్యులను సమకూర్చి రాష్ట్ర భవిష్యత్తును తన భుజస్కందాలపైన వేసుకున్న నవతరం నాయకుడు రాష్ట్ర విద్య, ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా గురువారం ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ప్రజాసేవలో అత్యున్నత శిఖరాలు చేరుకోవాలని స్థానిక శ్రీనివాసనగర్ లోని పురపాలక ఉర్దూ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబుబ్ బాష, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె. వెంకట సుబ్బయ్య, కార్యదర్శులు జిలాన్ బాష, రహంతుల్లా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## యువనాయకుడు,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

### జన్మదిన కేకు కట్ చేసిన ఎమ్మెల్సీ సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి

ప్రజాభూమి, పులివెందుల



తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారాలోకేష్ బాబు జన్మదినం సంధర్భంగా పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో నాయకులు కార్యకర్తల సమక్షంలో గురువారం ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి హాజరై లోకేష్ బాబు జన్మదిన కేకును నాయకులు, కార్యకర్త లతో కలిసికట్ చేసి వారికి పంపిణీ చేశారు. అనంతరం లోకేష్ పేరు మీద వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. నవయువ కిశోరం, యువగళం పాదయాత్రతో రాష్ట్రంలో ప్రజలతో మమేకమై తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న నారాలోకేష్ బాబు రాబోయే రోజుల్లో యువత బంగారు భవిష్యత్తుకై లక్షల ఉద్యోగాలను తీసుకు రావడానికి పలు కంపెనీలతో ఒప్పందం తో శ్రీకారం చుట్టార న్నారు. కూటమి ప్రభుత్వంఇచ్చిన హామీలన్నీ నెర వేర్చుకుంటూ పోతుంద న్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందు తాయన్నారు. అంతకుముందుగా టిడిపి నాయకు లు, కార్యకర్తలు బాణాసంచాలు పేలుస్తూ ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జీ.వి. రమణ, బొజ్జ మైసూరా రెడ్డి, శివారెడ్డి, మహేశ్వర్ రెడ్డి,గంగిరెడ్డి, రమణారెడ్డి,జ్ఞానేశ్వర్ నాయుడు, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ కల్వకూరి రమణ ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:




కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని టిడిపి నాయకుడు రంగసముద్రం ఎంపీటీసీ కల్వకూరి రమణ ఆధ్వర్యంలో నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో భారీ కేక్ కట్ చేసి నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఇది ముఖ్యమైన పండగ రోజు అన్నారు. మా యువ నాయకుడు నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో గొప్ప కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. వేల కిలోమీటర్లు ఆంధ్రప్రదేశ్ లో పాదయాత్ర చేసి పేద ప్రజల కష్టాలను గమనించి ఈరోజు తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రావడానికి విశేషంగా కృషిచేసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కాలర్ ఎగరేసుకొని తిరిగే స్టేజ్ కి తీసు కొచ్చిన లోకేష్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజల కోసం దావోస్ లో వేల కోట్ల పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకురావడానికి విశేషంగా కృషి చేస్తున్న నారా లోకేష్ బాబు ఇంకా ఎదగాలన్నీ మరెన్నో పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈకార్యక్రమంలో మార్కె ట్ యార్డ్ మాజీ చైర్మన్ చెరుకూరి చెన్నరాయుడు, మల్లికార్జున రెడ్డి,ఇమాం హుస్సేన్, కొండా కృష్ణారెడ్డి, రామసుబ్బారావు, శెట్టెం ప్రతాప్, లేతుమిషన్ షరీఫ్, నాయాబ్, కేశవ, శ్రీకాంత్ ,చిన్న పాపయ్య, శివ ,కరిముల్ల,అన్వర్, నాగేంద్ర, గణేష్, శివ, కార్తిక్, భాష, కిషోర్, శ్యామ్, నారాయణ, కన్నా,సాగర్, చిన్న, నాగూర్,వినయ్, నాసిర్,అతికారి రాజా, తెలుగుదేశం పార్టీ నాయకులు.కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఘరానా మోసం

### ప్రభుత్వ ఉద్యోగం ఆరు లక్షలు - ఔట్ సోర్సింగ్ ఉద్యోగం రెండు లక్షలు
### నకిలీ నియామక పత్రాలు అందజేసి భారీగా సొమ్ము చేసుకున్న మోసగాడు
### డబ్బులు వెనక్కి అడిగితే కులం పేరుతో దూషణ

ప్రజాభూమి, పులివెందుల


GOVERNMENT OF ANDHRAPRADESH
Department of Skills Development & Training
Andhra Pradesh State Skill Development Corporation (APSSDC)

EMPLOYEE APPOINTMENT LETTER

Place: YSR Kadapa
Date: 11-11-2024

Ref G.O : HR & ADMIN / DEC / 2024
SUB: Your application for the post of E S C Co – Ordinator.

Mr. VASANTHA CHANDRA SEKHAR
Address of Employee YSR Kadapa
Date of issue of Appointment Letter 11-11-2024

Dear Mr. VASANTHA CHANDRA SEKHAR, we are in receipt of your application for the post of E S C Co – Ordinator. We are pleased to inform that our organization has found you eligible for the profile described. You are requested to report our office as per address given below at 11.00 on 09 - 12 - 2024 in approval to your appointment, at our centre address YSR Kadapa, Andhra Pradesh. This is to inform you that, this letter will be null and void in case you do not report at the date and time specified in this letter.

We hope to have a long successful professional relationship with you and wish you all the best.

Yours Sincerely

ఒక మోసగాడు ప్రభుత్వ ఉద్యోగం ఆరు లక్షలు ఔట్సోర్సింగ్ ఉద్యోగం అయితే రెండు లక్షలు అని బేరాలు కుదుర్చుకొని నిరుద్యోగులను నిలువునా ముంచేశాడు. స్కిల్ డెవలప్మెంట్ లో మంచి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తాం అని డబ్బు కాజేసి నిరుద్యోగ యువకులను నిలువ నీడ లేకుండా చేస్తున్నాడు. పెండ్లిమర్రి మండలానికి చెందిన రాజగోపాల్ రెడ్డి అనే వ్యక్తి గతంలో స్కిల్ డెవల ప్మెంట్ లో ఉద్యోగం చేస్తూ తాను జిల్లాకు పెద్ద అధికారి అంటూ పలువురిని నమ్మించాడు. అయితే అతని సైకో చేష్టలకు ఉన్నత అధికారులు అతడిని విధుల నుంచి తప్పించారు. అనంతరం కడప, పులివెందుల, ఎర్రగుంట్ల పట్టణాలలోని కళాశాల, యూనివర్సిటీలలో ఉద్యోగం వేటలో ఉన్న నిరుద్యోగ యువత కు మాయ మాటలు చెప్పి ఉద్యోగాల పేరుతో టోకరా వేశాడు. పులివెం దులకు చెందిన చాలామంది రాజగోపాల్ రెడ్డి మాయలో పడి ఉద్యోగం కోసం డబ్బులు చెల్లించా రు. స్కిల్ డెవలప్మెంట్ లో ప్రభుత్వ ఉద్యోగం అయితే ఆరు లక్షలు, ఔట్సోర్సింగ్ ఉద్యోగం అయితే రెండు లక్షలు అంటూ ముందుగా కొంచెం మొత్తం ఇస్తే నియామక పత్రాలు అందజేస్తామని కొంచెం మొత్తాన్ని రాబట్టి నకిలీ నియామక పత్రాలు అందజేస్తారు. నకిలీ నియామక పత్రాలలో తేదీ ప్రకారం ఒక వారం ముందుగానే పూర్తి మొత్తం చెల్లించాలని డిమాండ్ చేసి వారు ఇచ్చిన మొత్తం నగదుతో హుడాయిస్తాడు. పులివెందుల కు చెందిన ఒక నిరుద్యోగి తండ్రి తాను చెల్లించిన మొత్తాన్ని ఇవ్వాలని డిమాండ్ చేస్తే అతడిని కులం పేరుతో దూషిస్తూ నీ దిక్కున చోట చెప్పుకో అని దూషించాడని బాధితులు వాపోతున్నారు. ఆ వ్యక్తి జిల్లాలో చాలామంది నిరుద్యోగులను మోసం చేసి వారి వద్ద నుంచి భారీగా నగదును కాజేసినట్లు సమాచారం. అలాంటి మోసగాళ్లపై పెట్టి చర్యలు తీసుకొని నిరుద్యోగ యువతకు తగు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా మంత్రి లోకేష్ పుట్టిన రోజు వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. గురువారం రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ పుట్టిన రోజు సందర్భంగా వేంపల్లెలోని టిడిపి కార్యాలయంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో టిడిపి నేతల సమక్షంలో కేక్ ను కట్ చేసి సంబరాలు చేపట్టారు. అలాగే టిడిపి కార్యకర్తలకు, అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రామమునిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు పాదయాత్ర చేసి ప్రజల మన్ననలను పొందిన నాయకుడు మంత్రి నారా లోకేష్ అన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కొంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. పులివెందుల నియోజకవర్గం లో కూడ టిడిపి బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ పాలనలో పేదలకు, రైతులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. తండ్రికి, తాతకు తగ్గ వారసుడిగా నారా లోకేష్ ఎదుగుతున్నట్లు చెప్పారు. యవగళం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా లోకేష్ శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. యువగళంతో టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపారని చెప్పారు. అలాగే ఎక్కడైనా టీడీపీ శ్రేణులకు ఇబ్బందులు ఎదురైన వెంటనే క్షణాల్లో అక్కడకు వెళ్లి పార్టీ శ్రేణులకు అండగా నిలిచారని చెప్పారు. టిడిపి పార్టీ కార్యకర్తలకు భరోసా ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వీరభద్ర, షేక్ మహమ్మద్, తెలంగాణ వల్లి, దక్కా రమేష్, గోగుల మారుతి, గణపతి రెడ్డి, పిపి చెంద్రా యుడు, ఎద్దుల రాము, నాగభూషణం, గణేష్ నాయక్, శివ ఇలియాస్, వెంకట శివ, డీలర్ ఈశ్వరయ్య, కొండయ్య, శేషగిరి, రెడ్డయ్య, జగదీష్, బాలు తదితరులు పాల్గొన్నారు

## వ్యాధి నిరోధక టీకాలపై శిక్షణ
## - డిప్యూటీ డిఎంహెచ్ఓ

ప్రజాభూమి, వేంపల్లె

సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాలపై ఆయా ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్లు, ఏఎన్ఎం లకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఉమమహేశ్వర ఆధ్వర్యంలో తాళ్లపల్లి, వేముల, సురభి, చక్రాయపేట, విఎన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న సూపర్వైజర్లు, ఏఎన్ఎం లకు పలు సలహాలు సూచనలు చేశారు. వ్యాధి నిరోధక టీకాలు వేయడం ద్వారా గర్భవతులు, శిశువు లకు ప్రాణాంతక వ్యాధులు రాకుండా నివారించేందుకు దోహద పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఖాజామొద్దీన్, పిహెచ్సి వైద్యులు స్వాతిసాయి, నిజాముద్దీన్, పృథ్వీ, ఆఫ్రిన్, శివప్రసాద్, స్వర్ణలత, సిహెచ్ఓ మునిరెడ్డి, విసిసి ప్రతాప్ పాల్గొన్నారు.



## జననం తప్ప మరణం లేని యోధుడు సుభాష్ చంద్రబోస్

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



జననం తప్ప మరణం లేని యోధుడు సుభాష్ చంద్రబోస్ అని బీజేపీ రాష్ట్ర కోశాధికారి సి. వి. జయలక్ష్మి, ప్రొద్దుటూరు 1 పట్టణాధ్యక్షులు వంకదారి నరేంద్ర రావ్ అన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని గురువారం బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక టిబి రోడ్డు లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తన సైన్యంతో గడగడలాడించిన ధీరుడు జననం తప్ప మరణం లేని యోధుడు సుభాష్ చంద్రబోస్ అని వివరించారు. ఆజాద్ హింద్ ఫౌజ్ సంస్థను స్థాపించి సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తన దళంతో గడగడలాడించిన దీరశాలి అన్నారు. నాడు స్వాతంత్ర్య సమరంలో దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ముఖ్యంగా యువతను దృష్టిలో పెట్టుకొని మీ రక్తాన్ని నాకివ్వండి మీకు స్వాతంత్ర్యాన్ని తెస్తాను అని ఉత్తేజభరిత మాటలతో దేశ ప్రజలను స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనే ప్రయత్నం చేశాడన్నారు. ఇప్పటికీ ఆయన మరణం ఒక మిస్టరీగానే మిగిలిపోయింది అన్నారు. పుట్టిన తేది అందరికీ తెలుసుగాని మరణం తేదీ ఎవ్వరికీ తెలియని మిస్టరీ అని అందుకే జననం తప్ప మరణం లేని గొప్ప వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ వరుణ్ కుమార్, వి హెచ్ పి మల్లికార్జున రావు, బీజేపీ నాయకులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, శివశక్తి పుల్లారెడ్డి, ఆర్ఎస్ఎస్ నరసింహులు, గోశాల అధ్యక్షులు శివ నాగిరెడ్డి, చెన్నా మోహన్, చలపతిరావు, శివకుమార్ యాదవ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టం నుండి ఎవరూ తప్పించుకోలేరు...
### - సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

తప్పు చేసిన వారు ఎవరైనా చట్టం నుండి తప్పించుకోలేరని, తప్పకుండా శిక్ష అనుభవించాల్సిందేనని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం నిందితులతో నేరుగా ఏ ఏ తప్పులు చేసి జైలుకు వచ్చారు, ఎప్పటినుండి జైలులో ఉంటున్నారు అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తప్పు చేసిన వారు ఎంతటి వారైనా తప్పించుకోలేరన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిందితులు డబ్బులు వెచ్చించి న్యాయవాదులను ఏర్పాటు చేసుకో లేకపోతే ప్రభుత్వమే ఉచిత న్యాయ సహాయం అందిస్తుందని తెలిపారు. అలాంటి నిందితులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జైలు నుండి బయటకు వెళ్లిన తర్వాత ప్రవర్తన మార్చుకుని ప్రశాంత జీవనం సాగించాలన్నారు. ఇందులో భాగంగా ఖైదీలకు తయారుచేస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, ఆరోగ్య సంరక్షణ తదితర విషయాలపై ఉపకారాగార అధికారి హనుమన్నతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణమూర్తి, నరసింహమూర్తి, రవికుమార్, హఫ్సా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో దాతలతో కిచెన్ షెడ్ నిర్మాణం



ప్రజాభూమి, ముదిగుబ్బ

మాజీ మంత్రి పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ముదిగుబ్బ మండల కేంద్రంలోని వడ్డిపేట ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్థానిక నాయకులు కిచెన్ షెడ్ నిర్మించారు. దాతలు ముదిగుబ్బ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ నాయుడు, గుత్తా ఉత్తమనాయుడు, ఎంఈఓ రమణప్ప గురువారం షెడ్డు నిర్మాణాన్ని పరిశీలించారు. గత మాసంలో పాఠశాల మెగాపేరెంట్స్ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన తుమ్మలమనోహర్ దృష్టికి స్థానిక ఉపాధ్యాయులు వెంకట నాయుడు, రామంజి కిచెన్ షెడ్ నిర్మాణనికి సహకరించాలని కోరారు. అది గుర్తుంచుకొని పరిటాలరవి 20వ వర్ధంతి సందర్భంగా జ్ఞాపకార్థం పాఠశాలకు నిర్మించి ఇచ్చారు. దీంతో ఎంఈఓ రమణప్ప, స్థానిక ప్రజలు టిడిపి నాయకులు తుమ్మలమనోహర్, ఉత్తమ నాయుడు లను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. దీంతో ఎంఈఓ రమణప్ప, స్థానిక ప్రజలు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కొలసాని చంద్ర, గోనుగుంట్ల సూరి, చంద్ర సేన, సురేష్, రామ్మూర్తి,వెంకట రవి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే పరేడ్ కు విద్యార్థులకు శిక్షణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ సందర్భంగా జరగనున్న పరేడ్ కు వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన ఎన్. సి.సి., స్కౌట్స్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు పట్టణంలోని చిన్మయ విద్యాలయ లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల 21వ తేదీన ప్రారంభమైన శిక్షణ శుక్రవారం తో ముగియనుంది. ఆయా విభాగాల విద్యార్థులు పెరేడ్ లో అనుసరించాల్సిన విధివిధానాలపై హెడ్ కానిస్టేబుళ్లు బొమ్మన ప్రసాద్, ఇక్బాల్ శిక్షణ ఇస్తున్నారు. వివిధ సంస్థల నుండి ఎంపికైన 128 మంది విద్యార్థులకు మాస్ డ్రిల్ తదితర అంశాలపై సూచనలు ఇస్తున్నారు. ఆయా విద్యార్థులు ఈనెల 25వ తేదీన పుట్టపర్తిలో జరిగే పెరేడ్ లో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.

## ఓటు హక్కు పై ప్రజలను చైతన్య పరచాలి
### - తహసిల్దార్ సౌజన్య లక్ష్మి.



ప్రజా భూమి ,లేపాక్షి

మండల వ్యాప్తంగా ప్రజలకు ఓటు హక్కు విలువను తెలియజేస్తూ, చైతన్య పరచాలని తహసిల్దార్ సౌజన్య లక్ష్మి బిఎల్ఓ లకు సూచించారు. భారత ఎన్నికల సంఘం డిసెంబర్ 25న జాతీయ వ్యవస్థాపక దినోత్సవంగా ప్రకటించడం జరిగింది. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ ఓటర్ దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఓటరును ఓటు వేసే విధంగా చైతన్యపరచాలన్నారు. ఓటు విలువ ఏమిటో వారికి తెలిపి ఓటు పై అవగాహన కల్పించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కుమారస్వామి రెడ్డి, వీఆర్వోలు,బి ఎల్ వో లు పాల్గొన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ అవగాహన




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని బిట్ డిప్లమో కళాశాలలో గురువారం గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. కళాశాలలో ఉన్న విద్యార్థులు, మహిళా అధ్యాపకులకు శ్రీ సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు అనూష రెడ్డి గర్భాశయ క్యాన్సర్ అవగాహన, నివారణ చర్యలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష రెడ్డి మాట్లాడుతూ, గర్భాశయ క్యాన్సర్, ప్రారంభ దశల్లో కనిపించే లక్షణాలు, గుర్తించడం, నివారణ చర్యల గురించి తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ, హిందూపురం కు చెందిన అవగాహనే నివారణకు మొదటి అడుగు అన్నారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించడానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు.

## వస్త్ర ప్రపంచంలో మేటి ధీరుడు త్రిలోక్ చంద్ జైన్

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం

ఒకే నెలలో ఇద్దరు యోధులను కోల్పోయిన రాష్ట్రం.ఉమ్మడి అనంతపురం జిల్లా లో, జనవరి 20న నరేంద్ర సింగ్ బేడీ, పెనుగొండ మండలం, గుట్టూర్ గ్రామంలో గల తన వ్యవసాయ క్షేత్రంలో మృతి చెందగా,జనవరి 18న త్రిలోక్ చంద్ జైన్, మహాలక్ష్మి (వస్త్రాలయం) టెక్స్టైల్స్, పాత ఊరు, అనంతపురం నగరంలో మృతి చెందారు. నూటికో కోటికో ఒక్కడు ఎప్పుడో ఎక్కడో పుడతారని,ఒక మహాకవి అన్నట్లు,త్రిలోక్ చంద్ జైన్, ఉత్తర భారత దేశంలో గల ఆర్య సమాజంలో పుట్టిన రాముడు,దక్షిణ భారతదేశ ద్రవిడుల ఆరాధ్య దైవమైనట్లు,రాజస్థాన్ లో పుట్టిన త్రిలోక్ చంద్ జైన్ చిన్నతనంలోనే చిరు వస్త్ర వ్యాపారిగా అనంతపురం వచ్చి





వినయము, విధేయతలే ఆయుధంగా ఆంధ్రప్రదేశ్ లో వస్త్ర సామ్రాజ్యాన్ని సృష్టించి ఇక్కడ ఎంతోమంది పేదల జీవితాలలో వెలుగు నింపి ఆదర్శప్రాయుడయ్యాడని, నిజాయితీగా నడుచుకున్నాడు, తనను తాను మెరుగు పరుచుకున్నాడు, తాను నమ్మిన మార్గంలో నిరంతరం అన్వేషిస్తూనే ఉన్నాడు, కొన్నిసార్లు వైఫల్యాలు ఎదురైనా తప్పులు సరిదిద్దుకుంటూ తిరిగి ప్రయత్నించాడు, అందుకే జీవితంలో విజయం సాధించాడు. మాట తప్పని వారిని, మాటకు కట్టుబడి ఉండాలనే వారిని నిరంతరం రక్షించాలన్న, దివ్యమైన గుణాల దివ్య జ్యోతి వై వెలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తమ సంతాప సందేశంలో కేవీ రమణ, అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి అధ్యక్షులు కొనియాడారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కె నూర్ మహమ్మద్ మాట్లాడుతూ త్రిలోక్ చంద్ జైన్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయం, ఆచరణీయమని మహాలక్ష్మి టెక్స్టైల్స్ జైన్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ల్యాండ్ లార్డ్ కేతిరెడ్డి బాల నాగిరెడ్డి, మునిరత్నం బస్సులు ఓనర్ శ్రీనివాసులు, మహాలక్ష్మి టెక్స్టైల్స్ వసంత్ కుమార్ జైన్, ప్రజాభూమి బ్యూరో డి ఫర్ రాజా హున్నూర్, స్టార్ యడ్స్ కుల్లాయప్ప పాల్గొన్నారు.

## భవిష్యత్తు నేత నారా లోకేష్
## -హిందూపురంలో ఘనంగా జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



భవిష్యత్ తరాలకు రాష్ట్రమంత్రి నారా లోకేష్ నేతగా నిలువనున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, కార్యకర్తల సంక్షేమానికి, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి నారా లోకేష్ ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శిగా నారా లోకేష్ పార్టీ పటిష్టత కోసం పని చేశారని పేర్కొన్నారు. దీనికి తోడు కార్యకర్తల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి వహించి పార్టీ పదవులు, నామినేట్ పదవుల్లో న్యాయం చేస్తున్నారన్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులందరికీ నారా లోకేష్ న్యాయం చేస్తున్నారని తెలిపారు. దేశంలోనే ఏ పార్టీకి లేనివిధంగా కోటి సభ్యత్వాలు చేయడంలో అయన సఫలీకృతులు అయ్యారన్నారు. యువ గళం పాదయాత్ర ఆంధ్ర రాష్ట్ర ప్రజల్లో ఒక చైతన్యం నింపి, పార్టీ అధికారంలోకి రావడానికి యువ గళం కూడా ఒక కారణం అయిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుకను తరలింపు నివారణలో అధికారుల నిర్లక్ష్యం -అధికార పార్టీ నాయకులే సూత్రధారులు
### -విలేకరుల సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొందరు అధికార పార్టీ నాయకులు పట్టణ సమీపంలో ఉన్న పెన్నా, జయమంగళి నదుల నుండి అక్రమంగా ఇసుకను తరలించి, సొమ్ము చేసుకుంటున్నారని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జై భీమ్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊటుకూరు నాగరాజు, ఆర్ సిపి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ, అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కొందరు ప్రతి రోజు ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా ఇసుకను పక్క రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు విమర్శించారు. ఈ విషయంపై జై భీమ్ పార్టీ రాష్ట్ర నాయకులు కోర్టులో పిటిషన్ వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ న్యాయవాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అక్రమ ఇసుక రవాణ జరగడం లేదని వాదనను వినపించడం విడ్డూరంగా ఉందన్నారు. దర్జాగా పోలీస్ స్టేషన్ల ఎదుటే అక్రమంగా ఇసుకను తరలిస్తున్నప్పటికీ అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదన్నారు. అక్రమ ఇసుక రవాణాపై అధికారులు వెంటనే కఠిన చ ర్యలు తీసుకుని, అడ్డుకట్ట వేయాలన్నారు. లేని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతా మన్నారు. ఈ సమావేశంలో దళిత సమాఖ్యా నాయకులు నారాయణ, రవికుమార్, శివ గోపాల్, వెంకటేశులు, నరసింహామూర్తి పాల్గొన్నారు.

## పేజావర్ పీఠాధిపతిని ఆహ్వానించిన పరిగి వేణుగోపాల్ రావు

ప్రజాభూమి, హిందూపురం



ప్రముఖ పుణ్యక్షేత్రం అయోధ్య తీర్థ క్షేత్ర దామంలో శ్రీరామచంద్రమూర్తి ప్రాణ ప్రతిష్ట చేసిన పేజావర్ పీఠాధిపతి విశ్వ ప్రసన్న తీర్థ స్వామి వారిని బిజెపి నాయకుడు, ప్రముఖ సామాజిక సేవాకర్త పరిగి వేణుగోపాలరావు హిందూపురం కు ఆహ్వానించారు. ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గురువారం బెంగళూరుకు వెళ్లి స్వామిని ఆహ్వానించారు. బాల రాముల విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆయనను హిందూపురంకు పిలిపించి సన్మానించాలని నిర్ణయించినట్లు తెలిపారు. భారతీయ ధార్మిక సాంస్కృతిక పరిరక్షణ కోసం స్వామీజీ చేస్తున్న ఆదర్శప్రాయం అని వేణుగోపాలరావు పేర్కొన్నారు.



## పెట్రో కొలతల్లో వ్యత్యాసం పై ఫిర్యాదు-పరిశీలించిన అధికారులు

ప్రజాభూమి,హిందూపురం టౌన్

పట్టణంలో ఉన్న పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు వేసే పెట్రోలు కొలతల్లో మోసాలు జరుగుతున్నట్లు చైతన్య స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు గంగిరెడ్డి గుర్తించి, అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ హారతి, తూనికలు కొలతల శాఖ అధికారి శివశంకర్ లు కలిసి సంబంధిత పెట్రోల్ బంకును ఫిర్యాదు చేసిన వారితో కలిసి తనఖీ చేశారు. ఈ సందర్భంగా 5 లీటర్ల ప్రత్యేక కొలతలో పెట్రోల్ పోయించి తనిఖీ చేశారు. అన్ని విధాలా పరిశీలన చేసి, ఎటువంటి మోసాలు జరగడం లేదని గు ర్తించారు. ఈ పరిశీలనల్లో బంకు యజమాని ఉన్నారు.

## నారాయణ కాలేజీల గుర్తింపు రద్దు చేయాలి

**వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్**

**మంత్రి నారాయణ కళాశాలలో ఫీజు రెగ్యులరేషన్ కమిటీ నిబంధనలు తుంగలో తొక్కారు**

ప్రజాభూమి, అనంతపురము



అనంతపురం నగర సమీపంలోని సోమలదొడ్డి వద్ద ఉన్న నారాయణ జూనియర్ కళాశాల బాయ్స్ హాస్టల్ లో మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న బత్తలపల్లి మండలానికి చెందిన విద్యార్థి చరణ్ ఆత్మహత్యకు కాలేజీ యాజమాన్యం బాధ్యత వహించాలని వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ డిమాండ్ చేశారు.

గురువారం ఉదయం క్లాసులు జరుగుతుండగానే బయటకు వచ్చి హాస్టల్ బిల్డింగ్ మూడో అంతస్తు పైనుంచి దూకి మరణించడం అత్యంత బాధాకరమని, ఇతని మరణానికి కారణమైన యాజమాన్యానికి గుణపాఠం చెప్పేలా సదరు కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంఘటన జరిగిన అనంతరం విద్యార్థి సంఘాలు కాలేజీ వద్దకు చేరుకుని ఆందోళన చేసిన నేపథ్యంలో చంద్రశేఖర్ యాదవ్ విలేకరులతో మాట్లాడారు. విద్యార్థి చరణ్ ఆత్మహత్య అనంతరం ఎవరికీ సమాచారం ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యం వారే మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించి, సంఘటన స్థలంలో రక్తపు మరకలను సైతం కాలేజీలో శుభ్రతకు వాడే క్లీనింగ్ లిక్విడ్లతో తుడిచేసి చేసి ఆధారాలు లేకుండా చేసినట్లు ఆయన ఆరోపించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన నారాయణ కళాశాల యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి కళాశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇలా అనేక చోట్ల విద్యార్థుల ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు నిత్యం చూస్తున్న పరిస్థితి నెలకొనిందన్నారు. ఇలాంటి దుర్ఘటనలకు నారాయణ విద్యాసంస్థల ఫీజుల దోపిడీయే ప్రధాన కారణమని, ఈ పరిస్థితిని అరికట్టకుండా ప్రభుత్వంలో ఉన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఏమీ పట్టనట్టు, యాజమాన్యాన్ని ప్రోత్సహిస్తూ.. పేద, మధ్య తరగతి వర్గాలను ధనార్జనే ధ్యేయంగా బలి పశువులను చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫీసును సైతం మంత్రి నారాయణ కళాశాలకు సంబంధించిన వారికి అప్పజెప్పడం ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థులపై ఫీజుల భారం వేస్తూ ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నప్పటికీ నోరు మెదపకుండా ఉన్న మంత్రి నారా లోకేష్ వైఖరి ప్రజలందరికీ తేటతెల్లమవుతుందని అన్నారు. అలాంటి నారాయణ కాలేజీలనీ సీజ్ చేయాలని కూటమి ప్రభుత్వానికి వైయస్సార్ విద్యార్థి విభాగం డిమాండ్ చేస్తోందని చంద్రశేఖర్ యాదవ్ సూచించారు. ఒకవేళ మీకు విద్యార్థుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే అలాంటి వారిపై కఠినంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి కాలేజీలు సీజ్ చేయాలని, తద్వారా విద్యార్థులకు నేనున్నానన్న భరోసా కల్పించాలని మంత్రి నారా లోకేష్ కు చంద్రశేఖర్ యాదవ్ సూచించారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
### మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవంలో అభిమానులు, పార్టీ నాయకులతో కలిసి బర్త్ డే కేక్ కట్ ఎంపీ

ప్రజాభూమి, అనంతపురము

ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ జన్మదినం సందర్భంగా గురువారం అనంతపురం పార్లమెంట్ పరిధిలోని సింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండల కేంద్రంలో ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి బర్త్ డే కేక్ కట్ చేశారు. అనంతరం డా. బాబా సాహెబ్ అంబేద్కర్, వాల్మీకి మహర్షి, శ్రీ కనకదాసు విగ్రహాలకు వేరువేరుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.





అక్కడినుంచి నగరానికి చేరుకుని, స్థానిక ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేసారు. వారితోపాటు 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందించారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada - 533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677